రిపోర్టర్లు కావలెను
కందనవోలు తెలుగు దినపత్రిక నందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి జిల్లాలలో పనిచేయుటకు కర్నూలు,నంద్యాల, అనంతపురం, శ్రీసత్య సాయి వైఎస్ఆర్, తిరుపతి చిత్తూరు జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, ఇంచార్జులుగా పనిచే యుటకు రిపోర్టర్లు కావలెను...
ఆసక్తిగలవారు సంప్రదించండి
ఎడిటర్ : కె.శ్రీనివాసులు
98665 84957

# కందనవోలు

వాయిస్

తెలుగు దినపత్రిక



PUBLISHED FROM కర్నూలు నంద్యాల కడప అన్నమయ్య అనంతపురం సత్యసాయి చిత్తూరు తిరుపతి నెల్లూరు గుంటూరు ఒంగోలు విజయవాడ అమరావతి విశాఖపట్నం విజయనగరం శ్రీకాకుళం తెలంగాణ హైదరాబాద్ జోగులాంబ గద్వాల

మంగళవారం 18-02-2025 సంపుటి : 06 సంచిక : 269 పేజీలు : 8 వెల : రూ 4-00

# సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం

## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్







కందనవోలు కర్నూలు, సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్ తెలిపారు.. సోమవారం స్థానిక బుధవారపేట, ఇందిరాగాంధీ నగర్ లో కోకో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పునరుద్ధరించిన అంగన్వాడి కేంద్రాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో జిల్లలోపలు రకాల అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని తెలిపారు ..పలు మల్టీ నేషనల్ కంపెనీలతో సమావేశమై సందర్భాలలో కర్నూలు జిల్లాలో కూడా సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరామన్నారు..అందులో భాగంగానే కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో పలు రకాల అభివృద్ధి పనులు చేశారన్నారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అదనంగా 2 మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు, అంగన్వాడి కేంద్రాల అప్గ్రేడేషన్ పనులు చేయడం జరిగిందని మంత్రి కోకో కోలా కంపెనీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు... రాయలసీమ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ ఎక్కువ శాతం పరిశ్రమలు వచ్చేందుకు ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.. ఇప్పటికే 8 నెలల్లో దాదాపు 6 లక్షల కోట్ల పైన పెట్టుబడులకు కమిట్మెంట్ అవ్వడం జరిగిందన్నారు.. దాదాపు 5 సంవత్సరాల్లో చేయాల్సిన పనులు కేవలం 8 నెలల్లోనే చేశామని, దీనికి ముఖ్య కారణం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు గారు అన్నారు...సూపర్ 6 లో ఇచ్చిన హామీలన్నటిని అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గారు చర్యలు తీసుకుంటున్నారన్నారు.. రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సదరం క్యాంప్, ఓపి విభాగం వద్ద 2 మినరల్ వాటర్ ప్లాంట్లు, 2 చెత్త సేకరణ ఎలెక్ట్రిక్ వాహనాలను, అంగన్వాడి భవనాల పునరుద్ధరణ వంటి పలు రకాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు... జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మంత్రి కృషి చేస్తున్నారని, రానున్న రోజుల్లో జిల్లాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు.. తొలుత మంత్రి, కలెక్టర్ బుధవారం పేట లోని పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించి కాసేపు చిన్నారులతో ముచ్చటించారు.. అనంతరం కో కో కోలా కంపెనీ ఆధ్వర్యంలో సేల్స్ అండ్ మార్కెటింగ్, డిజిటల్ లిటరసీ అంశాల్లో శిక్షణ ఇచ్చినవిద్యార్థులకు, మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు.. కార్యక్రమంలో కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కోకో కోలా కంపెనీ మేనేజర్ ముకుంద్ త్రివేది, కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా.చిట్టి నరసమ్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్. కె.వెంకటేశ్వర్లు, సిఎస్ ఆర్ ఎం ఓ, డాక్టర్. వెంకటేశ్వరరావు, ఎమ్ ఓ, ఆర్ ఇ హెచ్ సూపరింటెండెంట్, డాక్టర్ పృథ్వి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు..

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రివర్యులకు ఆహ్వానం



కందనవోలు శ్రీశైలంశ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 19 నుండి మార్చి వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రివారి నివాసంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబునాయుడు ని కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడంశ్రీశైలం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు బుడ్డారాజశేఖరరెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు గౌరవ ముఖ్యమంత్రి వారిని కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం తరుపున ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో ముఖ్యమంత్రివర్యులకు వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మవార్ల జ్ఞాపిక అందజేయడం జరిగింది.

# చంద్రబాబుని కలిసిన యువ నాయకుడు వడ్డే రమేష్..



కందనవోలు న్యూస్ ఆలూరు.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసిన ఆలూరు నియోజకవర్గం టిడిపి మాజీ సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్డే రమేష్ త్వరలో ప్రకటించ బోయే నామినేటెడ్ పదవులను యువతకు కేటాయించాలని ఒక నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఇవ్వడం జరిగిందని అలాగే పార్టీ కోసం పనిచేసే వారిని గుర్తించి వారికే అవకాశాలు ఇవ్వాలని ఆలూరు నియోజకవర్గం లో సంబంధించిన నామినేటెడ్ పోస్టులను యువతకు కేటాయించి పార్టీ బలోపేతానికి నాంది పలకాలని అందులో భాగంగా మాకు కూడా అవకాశం కల్పించాలని కోరడం జరిగిందని తెలిపారు అందుకు ప్రతిస్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కచ్చితంగా త్వరలో ప్రకటించబోయే నామినేటెడ్ పోస్టులలో యువతకు అత్యధిక శాతం కేటా ఇస్తామని తెలిపారని యువ నాయకుడు సోషల్ మీడియా మాజీ అధ్యక్షుడు వడ్డే రమేష్ తెలిపారు..

# దేవస్థానం అభివృద్ధికి దాతలే మూల స్తంభాలు

## -కార్యనిర్వహణాధికారి డిప్యూటి కలెక్టర్ టి. బాపిరెడ్డి

– నంద్యాల సిటీ కందనవోలు– దేవస్థానం అభివృద్ధికి మూల స్తంభాలు దాతలే అని శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి డ డిప్యూటీ కలెక్టర్ టి. బాపిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నందు 2025వ సంవత్సరం స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం మాఘ బహుళ అష్టమి 21 వతేది శుక్రవారం నుండి ఫాల్గుణ శుద్ధ సప్తమి మార్చి 6 వతేది గురువారం వరకు శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దాతలే దేవస్థానం అభివృద్ధికి మూల స్తంభాలు అనే భావనతో గత 17 సంవత్సరాలుగా దేవస్థానం ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి కొన్ని పదుల టన్నులు కూరగాయలు వితరణ చేస్తూ వస్తున్న మార్కెట్ ప్రసాద్ కు వారి కుటుంబ సభ్యులకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు గౌరవ పూర్వకంగా ఆహ్వానం పలికనట్లు తెలిపారు. అనంతరం కార్యనిర్వహణాధికారి మార్కెట్ ప్రసాద్ కు స్వామి అమ్మవార్ల శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు.



# సైబర్ నేరాల నివారణకు 'నేను సైబర్ స్మార్ట్' అవగాహన కార్యక్రమం ప్రారంభించిన....

## ఏపి పరిశ్రమలు డ వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్
## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



కందనవోలు కర్నూలుసైబర్ నేరాల నివారణకు, అవగాహన కు పోస్టర్స్ , వీడియోలు ఆవిష్కరణ చేసిన... మంత్రి గారు, జిల్లా ఎస్పీ ? సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .? రేపటి నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలలో, పట్టణాలు, గ్రామాలలో అవగాహన సదస్సులు . ఇటీవల సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల నివారణకు ఈరోజు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆధ్వర్యంలో కర్నూలు ఆర్ ఎస్ రోడ్డులోని స్థానిక కె వి ఆర్ కళాశాల లో విద్యార్థినిలకు 'నేను సైబర్ స్మార్ట్' అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అవగాహనతోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ఏపి పరిశ్రమలు డ వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం తెలిపారు. వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన సైబర్ నేరాల లఘు చిత్రాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఏపి పరిశ్రమలు డ వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సైబర్ నేరాల పోస్టర్లను, వీడియోలను ఆవిష్కరించారు. సైబర్ నేరాల అవగాహన పోస్టర్లను, వీడియోలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపి పరిశ్రమలు డ వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ...సైబర్ నేరాల బారిన పడకుండా ముఖ్యంగా మహిళలు, యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. కస్టమ్స్ అధికారులమని, పోలీసు, బ్యాంకు అధికారులమని నిజంగా , స్వయంగా మాట్లాడినట్లు మోసాలకు పాల్పడతున్నారన్నారు. ఫేక్ కాల్స్ అయినప్పటికి అది నిజమని నమ్మి మోస పోతున్నారన్నారు. బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేయడానికి సైబర్ నేరగాళ్ళు ప్రయత్నిస్తుంటారని, స్ట్రాంగ్ పాస్ వర్డ్స్ ఉంచుకోవాలన్నారు. ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, వంటి సోషల్ మిడియాలలో జాగ్రత్త గా ఉండాలన్నారు. నిజమైన ఫోటోలు, ఫేక్ ఫోటోలు గుర్తుపట్టలేనంతగా మార్ఫింగ్ చేసి మోసాలు చేస్తున్నారన్నారు. విద్యార్థినులు చదువు పై శ్రద్ధ వహించాలన్నారు. పోటీతత్వం ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండి, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ ...ఇటీవల కాలంలో ప్రస్తుత సమాజంలో స్మార్ట్ ఫోన్లు ఎక్కువగా అవుతున్నాయి. టెక్నాలజీ పెరగడంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్ , కెవైసి మరియు ఓటిపి మోసాలు, పెట్టుబడి మోసాలు , కోరియర్ ఫ్రాడ్స్, ఆధార్ కార్డు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, లింకు వస్తుంది క్లిక్ చేయాలని, జాబ్ ఇస్తామని చెప్పి అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారన్నారు. 1) డిజిటల్ అరెస్టు, 2) కెవైసి – ఓటిపి ఫ్రాడ్స్, 3) జాబ్ ఫ్రాడ్స్ , 4) ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్స్ వంటి లఘు చిత్రాల ద్వారా జిల్లా వ్యాప్తంగా రేపటి నుండి విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, పట్టణాలు, గ్రామాలలసైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ నేరాల గురించి ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ లో బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సకారం

జోగులాంబ గద్వాల కందనవోలుఇందిరమ్మ ఇళ్లతో పేదల కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం గ్రామాలను ఎంపిక చేసిందని, ప్రభుత్వం అందించే సహాయంతో లబ్ధిదారులు నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ గౌతమ్ అన్నారు.సోమవారం ఇటిక్యాల మండలంలోని బట్లదిన్నె గ్రామంలో ఇందిరమ్మ ఫేజ్–1 ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తో కలిసిఆయన గ్రామంలో లబ్ధిదారుల ఇండ్ల స్థలాలను పరిశీలించారు. కొత్త ఇళ్లు నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో మండలంలో ఒక మోడల్ గ్రామాన్ని ఎంపిక చేసిందని, ఆ క్రమంలో మీ గ్రామం ఎంపికైనందున లబ్ధిదారులు తమ స్థలాల్లో ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి లబ్ధిదారుడు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. పునాది నుండి బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేసుకున్న తరువాత, ప్రభుత్వ నిధులు లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లో మొత్తం 5 లక్షల రూపాయలను నేరుగా జమ చేయబడతాయని వివరించారు.మేస్త్రీలు అందుబాటులో ఉంటారని, పంచాయతీ సెక్రటరీ మీ ఇంటి దగ్గరకు వచ్చి ఎప్పటికప్పుడు ఫోటోలు తీసుకుని ప్రభుత్వానికి పంపిస్తారని అన్నారు.

# బాలల సంరక్షణ కేంద్రాలను పటిష్టంగా నిర్వహించండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల కలెక్టరేట్ కందనవోలుజువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం, 2015 ప్రకారం బాలల సంరక్షణ కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థలను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా పిల్లల సంరక్షణ కేంద్రాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం, 2015 సెక్షన్ 41ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థలను సూచించారు. తల్లిదండ్రులు ఉన్న పిల్లలు బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉండడానికి వీలులేదని సంబంధిత పిల్లలు తల్లిదండ్రుల దగ్గరే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆడపిల్లలు, మగ పిల్లలను ఒకే కేంద్రంలో ఉంచకుండా వేరువేరుగా విభజించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు సరిపోయే విధంగా టాయిలెట్లు, వసతి సౌకర్యాలు ఉండాలన్నారు. గతంలో తాను స్టార్ సొసైటీ పిల్లల సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశానని మగ, ఆడపిల్లలు ఒకే చోట ఉండటంపై గమనించి షిఫ్ట్ చేయించడం, వందమంది పిల్లలకు రెండు టాయిలెట్లు ఉండడం తాను గమనించానని సంబంధిత ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బర్త్ డే ఫంక్షన్ లు, వివాహ వేడుకల్లో మిగిలిపోయిన ఆహార పదార్థాలను పిల్లలకి ఇవ్వడంపై పూర్తిగా ఆక్షేపించాలన్నారు. పిల్లల సంరక్షణ కేంద్రాలకు చెప్పి వెళ్ళకుండా ఆకస్మికంగా వెళితే వాస్తవ విషయాలు బయటకు వస్తాయని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. పిల్లల సంరక్షణ కేంద్రాలకు భారత ప్రభుత్వం అత్యధికంగా నిధులను కేటాయిస్తోందని ఆ మేరకు వసతుల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.



## కౌతాళంలో నకిలీ కులధృవీకరణ పత్రం మంజూరు చేసిన రెవెన్యూ అధికారులను సర్వీస్ నుండి తొలగించాలని జిల్లా కలెక్టర్ ని కోరిన ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజు



కందనవోలు కర్నూలు :కౌతాళం మండలంలో గతంలో పనిచేసిన తహశీల్దార్ కే.మల్లిఖార్జున స్వామి , కౌతాళం డిప్యూటీ తహశీల్దార్ ఎస్.ఐ. వీరేంద్ర గౌడ్ , బదినేహాళు గ్రామానికి సంబంధించిన మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, బదినేహాళు గ్రామానికి చెందిన విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ సూర్య నారాయణ రెడ్డి లనుకలిసి ఎస్సీ కమ్యూనిటీలోని మాదిగ కులానికి చెందిన నలగోడీ శ్రీనివాసులు అనే పేరుగల సెకండ్ గ్రేడ్ టీచర్ కు ఎస్టి ఎరుకల కులధృవీకరణ పత్రం మంజూరు చేసిన రెవెన్యూ అధికారులను సర్వీస్ నుండి తొలగించాలని జిల్లా కలెక్టర్ ని ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజు కలిసి కోరడమైనది ఈ సందర్భంగా ఎరుకల రాజు మాట్లాడుతూ నకిలీ దృవీకరణ కేసులో పై అధికారులపై ఈఎఫ్ఐ 83/2024 బీ/బ 61(2),336(3),318(4) బి ఎన్ ఎస్ కర్నూలు - కౌతాళం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయదమైనది విచారణ సవ్యంగా సాఫీగా వాస్తవాలతో కూడిన విచారణ జరగాలని దీనికి కారకులైన రెవెన్యూ అధికారులను ఉద్యోగం నుండి తొలగించి సమగ్ర విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ని కొరడమైనది నకిలీ కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేసినందుకు గతంలో బదినేహాళు గ్రామానికి చెందిన విలేజ్ రెవెన్యూ అధికారి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తో పాటు కౌతాళం తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్లు డబ్బులకు ఆశ పడి ఫాల్స్ క్యాస్ట్ సర్టిఫికెట్ ను,ఫాల్స్ ఇన్కమ్ సర్టిఫికెట్ ను కల్లూరు మండల పరిధిలోని పెద్దపాడు గ్రామానికి చెందిన ఎస్ జిటి నల్లగోడి శ్రీనివాసులు కర్నూలు నగరంలోని ధర్మ పేటలో ఉన్న ఇంటి నెంబర్ 40 707 లో నివాసం ఉంటున్నారు ఇతనికి కౌతాళం మండలకి బదినేహాళు గ్రామానికి ఎటువంటి సంబంధం లేదు కానీ గ్రామంలో నివాసం ఉంటున్నట్టు రెవెన్యూ అధికారులు డబ్బులకు ఆశపడి కుల, ఆదాయ దృవీకరణ పత్రాలు మంజూరు చేయడం జరిగినది తప్పు చేసిన అధికారులను సర్వీస్ నుండి తొలగించాలని ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎరుకల హక్కుల పోరాట సమితిజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల హరి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు అభివృద్దే ధ్యేయంగా సాగుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి పాలన విజయలక్ష్మి

### పట్టణం లో కొత్త సి సి రోడ్ల తో కళకళలాడుతున్న వార్డ్ కాలనీలు

### సోమప్ప నగర్ లో సి సి రోడ్డు పనులు పరిశీలించిన టిడిపి నాయకురాలు విజయలక్ష్మి

ఎమ్మిగనూరు న్యూస్ కందనవోలు:-ఎమ్మిగనూరు పట్టణం లో 30 వార్డ్ సోమప్ప నగర్ లో ఎమ్మెల్యే చెస్తున్న అభివృద్ధి లో భాగంగా వేస్తున్న నూతన సి సి రోడ్ల పనులను టిడిపి నాయకురాలు సి విజయలక్ష్మి ప్రారంభించి పనులను పరిశీలించారు. నూతన రోడ్ల తో యెమ్మిగనూరు కాలనీ లలో కలకలడుతున్నాయని విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రోడ్లు డ్రైనేజి మరుగుదొడ్లు లేక కాలనీ లు అన్ని అస్తవ్యస్తం అయ్యాయాని తెలిపారు. మా నాయకుడు జయనగేశ్వరెడ్డి గారి అభివృద్ధి చూసి ప్రతిపక్షం కూడా నివ్వెర పోతుందని తెలిపారు. రాబోయే రోజులు లో యెమ్మిగనూరు అభివృద్ధి తరతరాలు గుర్తుండిపోయేలా భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే చంద్రబాబు నాయుడు తో మాట్లాడి ఎన్నో అభివృద్ధి ప్రాజెక్ట్ లను తీసుకోని రావడం లో అయన కృషి ని వర్ణించలేమని విజయలక్ష్మి తెలిపారు. కాంట్రాక్టర్ సతీష్ తో మాట్లాడి రోడ్ల నిర్మాణం లో నాణ్యత పాటించాలని తెలిపారు. పనులు వేగవంతం చేయాలనీ సూచించారు.కాలనీ వాసులతో మాట్లాడుతూసంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించారు.కార్యక్రమం లో కాలనీ వాసులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## మిర్చి పంట కు కనీస మద్దతు ధర ప్రకటించాలి.....



కందన వోలు న్యూస్ దేవనకొండ ఆరుగాలం కష్టపడి పండించి పంట అవసరాలు తగ్గట్టుగా అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టి పండించిన మిర్చి పంటను అరకోర రేటుకు రైతులు నుండి వ్యాపారులు కొంటున్నారని వ్యవసాయ కనీస మద్దతు ధర రైతుకు వచ్చేటట్లు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ డిమాండ్ చేశారు సోమవారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ బాషా అధ్యక్షతన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ ,సీనియర్ నాయకులు బజారి, మహబూబ్ బాషా లు మాట్లాడుతూ ఖరీఫ్ ,రబీ సీజన్లో మండలంలో 4 వేల ఎకరాలలో మిర్చి సాగు చేశారని మిర్చి సాగుకు పెట్టుబడులు చాలా విపరీతంగా వస్తాయని అయినా ఆశతో రైతు పెట్టుబడులు పెట్టి కాయకష్టం చేసి పంటను పండించిన అనంతరం మొక్కుబడిగా క్వింటంకు 8 వేల నుండి 11 వేల రూపాయల ధర పోవడం వలన రైతుకు దిక్కుతోచని పరిస్థితి కనపడుతుందని ఈ పరిస్థితిలో ప్రభుత్వం జోక్యం చేసుకొని మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు బ్యాడిగా రకం మిర్చి క్వింటానికి 50 వేలు గుంటూరు మిరప కు 25 వేలు మద్దతు ధరగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు మిరప వేసిన నష్టపోయిన రైతాంగానికి ఎకరాక లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని కోరారు రైతుల అప్పులు పాలు అయిన నేపథ్యంలో బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు రైతు లేనిదే రాజ్యం లేదు అనేటటువంటి నాయకులు మిర్చి రైతుల తరఫున మాట్లాడాలని వారి కోసం రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో లేదని దాటవేత ధోరణి అవలంబిస్తూ రైతును తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు రైతులకు గిట్టుబాటు ధర వచ్చేటట్టు ప్రభుత్వం జోక్యం చేసుకొని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు లేకుంటే రైతుల మరింత అప్పుల్లో కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులు గురికావాల్సి ఉంటుందని వాపోయారు పేర్కొన్నారు రైతుల కష్టాలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు ,కార్మిక సంఘం నాయకులు పాండు, లక్ష్మిరెడ్డి, సుధాకర్, రవీంద్ర, లోకయ్య, నాగేంద్ర, బలరాముడు, రాముడు, మహేష్ అదేవిధంగా వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

## పాణికేశ్వర స్వామి దేవస్థానంలో సమస్యలు రాకుండా చూసుకోండి

### విద్యార్థి ప్రజా సంఘాలు తహసిల్దార్ గారికి వినతి పత్రం

కందనవోలు న్యూస్ పాణ్యం ప్రతినిధి;పాణ్యం మండలం లో పానీకేశ్వర స్వామి దేవస్థానం లో ఈ సంవత్సరము అయిన జరగబోఏ మహాశివరాత్రి కీ కచ్చితంగా భక్తులు కు త్రాగునీరు, నిత్యం అన్నదానం కచ్చితంగా ఏర్పాటు చెయాలి. అని పాణ్యం తహసీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి గారికి గారికి విద్యార్థి ప్రజా సంఘాలు, వినతిపత్రం ఇవ్వడం జరిగినది. అయ్యా , విషయం : పాణ్యం మండలం లో పానీకేశ్వర స్వామి దేవాలయం లో. ప్రతి శివరాత్రి ఉత్సవాలకు భక్తులకు నిత్యం, త్రాగుటకు నీరు అన్నదానం ఏర్పాటు చేయాలని కోరుతున్నాం ...... పాణ్యం మండలం లో అతి పురాతనమైన దేవాలయం పానీకేశ్వర స్వామి దేవాలయం ఉన్నది ఇది రాజుల కాలం నాటి ది దీనికి ఒక ప్రత్యక చరిత్ర ఉన్నది. ఇక్కడప్రతి సంవత్సరము చుట్టూ 20 గ్రామాలనుండి ఇక్కడకీ మహా శివరాత్రి ఉత్సవాలు చూడటానికి ప్రజలు దాదాపుగా 30,000 మంది ప్రజలు పాల్గొంటారు. ఇక్కడికి వేలాదిమంది భక్తులు వస్తుంటారు. అక్కడ. మహిళలుకు బాత్ రూంలు,(వస్రలు) బట్టలు మార్చుకొనుటకు గదులు లు కూడా లేవు. భక్తులకు, త్రాగుటకు నీరు, ప్రసాదము, అన్నదనములు తూతూ మంత్రంగా జరిపి లక్షలాది రూపాయలు అధికారులు కొల్లగొట్టుకొని దొంగ లెక్కలు చూపి వెళ్ళిపోతున్నారు. ఈ దేవాలయానికి దాదాపుగా 20ఎకరాలు భూమి,దేవుని మన్యం ఉన్నది. ఇక్కడ నిత్యం రెండు పంటలు వేసుకుంటూప్రజలు జీవనం సాగిస్తున్నారు. ఈ దేవాలయానికి సంబంధించినటువంటి భూమి కౌలుకు సాగు చేస్తున్నటువంటి ప్రజలకు తిరిగి ఎండోమెంట్ ఆ అధికారి గారికి కౌలు ధర.చెల్లిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి దేవాలయాన్ని అభివృద్ధి చేసి . ఇక్కడ నిత్యం త్రాగుటకు నీరు అన్నదాన కార్యక్రమం జరపాలని గౌరవనీయులైన తహసిల్దార్ గారిని కోరుతున్నాం.ఇప్పటినా అధికారులు స్పందించి త్రాగుటకు నీరు, నిత్యం అన్నదానం ఏర్పాటు చేయకుంటే అన్ని ప్రజాసంఘాలతో పెద్ద ఎత్తున కలెక్టర్ ఆఫీసుముందు ప్రత్యక్ష ధర్నా కు దిగుతాం అని తెలియచేస్తున్నాము. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యు ఐ నంద్యాల జిల్లా కార్యదర్శి బత్తిని ప్రతాప్, ఏ ఐ ఎఫ్ బి జిల్లా నాయకుడు వనము వేంకటాద్రి, శ్రేనివాసరావు, సీఐటీయూమండలం నాయకుడు నాగరాజు, రైతు సంఘము దేవరాజు, తదితరులు పాల్గొన్నారు



## మహాశివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష




కందనవోలు న్యూస్: గడివేముల మండలంలోని తహసిల్దార్ ఆఫీస్ నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవం సందర్భంగా అధికారులతో గడివేముల తహసిల్దార్ వెంకటరమణ అధికారులకు అందరికీ సమావేశం ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తగిన సూచనలు ఇచ్చారురాకుండా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ మరియు రక్షణ శాఖ ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ అందరికీ తగిన సూచనలు ఇచ్చారు దుర్గ భోగేశ్వర క్షేత్రమునకు వెళ్లి అక్కడ ఎటువంటి ఏర్పాటు చేయాలో పరిశీలించి ఆలయ సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి రెవెన్యూ అధికారులు దుర్గ భోగేశ్వర ఆలయ కమిటీ కమిటీ మెంబర్స్ ఈ ఓ ఆర్ డి ఎంపీడీవో పాల్గొన్నారు

## ఏపీ మోడల్ స్కూల్ నందు కంటి వైద్య పరీక్షలు



కందనవోలు న్యూస్: గడివేముల గడివేముల మండలంలోని స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు సోమవారం నాడు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు ఇందులో ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో లోపం ఉన్నవారికి నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వేణుగోపాల్ 15 మంది విద్యార్థిని విద్యార్థులను గుర్తించి వారికి కంటి అద్దాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ మరియు బోధన సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ జెడ్పి చైర్మన్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు



కందనవోలు కర్నూలుగద్వాలలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన సరితా తిరుపతయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు... అనంతరం వారితో కలిసి ఎం.పి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు... అంతకు ముందు స్థానిక కురువ సంఘం నాయకులు ఎం.పి నాగరాజు ను కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు

## పాదయాత్రగా వెళ్లే శివ భక్తులకు భోజన కార్యక్రమం



కందనవోలు న్యూస్: గడివేముల మండలంలోని తిరుపాడు గ్రామంలో శ్రీశైలం కు పాదయాత్రగా వెళ్లే భక్తులకు గత మూడు సంవత్సరముల నుంచి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కావున భక్తులు అందరూ ఈ భోజన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తిరుపాడు గ్రామస్తులు తెలిపారు

## హుండీల లెక్కింపు

కందనవోలు శ్రీశైలం జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 2,18,94,668/-నగదు రాబడిగా లభించింది.ఈ హుండీ ఆదాయాన్ని భక్తులు గత 17 రోజులలో (31.012025 నుండి 16.02.2025 వరకు) సమర్పించడం జరిగింది.ఈ నగదుతో పాటు 152 గ్రాముల 400 మిల్లీగ్రాముల బంగారం, 2కేజీల 150 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు- 423, మలేషియా రింగిట్స్ 108, యూకే ఫౌండ్స్ ? 20, సింగపూర్ డాలర్లు -10, జింబాబే క్వచ్చాన్- 120, కెనడా డాలర్లు- 50, సౌదీ అరేబియా రియాల్స్ ? 20, థాయిలాండ్ భట్స్ ? 20 మొదలైన విదేశీ కరెన్సీ కూడా



ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమములో దేవస్థానం అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 5 నుండి 7 వరకు న్యూఢిల్లీలో 24వ ఎడిషన్ వరల్డ్ సస్టెయినబుల్ డెవలప్మెంట్ సమ్మిట్




**పారిస్ అగ్రిమెంట్ కు ఒక దశాబ్దం తర్వాత: క్లైమేట్ చర్యలను ముందుకు తీసుకెళ్లడానికి గ్లోబల్ సౌత్ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి డబ్ల్యూఎస్డీఎస్ 2025 క్లైమేట్ యాక్షన్‌ను వేగవంతం చేయడానికి, భాగస్వామ్యాలను ముందుకు తీసుకెళ్లడానికి, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడానికి, స్థితిస్థాపకమైన మరియు సుస్థిర భవిష్యత్తు కోసం పరిష్కారాలను అందించడానికి 'టెరి' కీలక సమ్మిట్ గ్లోబల్ నాయకులను ఏకం చేస్తోంది.**

కందనవోలు న్యూఢిల్లీ, వరల్డ్ సస్టెయినబుల్ డెవలప్మెంట్ సమ్మిట్ (డబ్ల్యూ) 24వ ఎడిషన్ 2025 మార్చి 5 నుండి 7 వరకు న్యూఢిల్లీలో జరుగుతుంది. ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇనిస్టిట్యూట్ (ఇఖీఐ) ద్వారా ఏటా నిర్వ హించబడే డబ్ల్యూఎస్డిఎస్ సుస్థిర అభివృద్ధి, క్లైమేట్ పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడానికి రూపు దిద్దుకున్న ముఖ్యమైన అంతర్జాతీయ కార్యక్రమం.గ్లోబల్ సౌత్‌లో సుస్థిర అభివృద్ధి, పర్యావరణంపై స్వతంత్రంగా నిర్వహించబడుతున్న ఏకైక గ్లోబల్ సమ్మిట్ ఇది. 'సుస్థిర అభివృద్ధి, క్లైమేట్ పరిష్కారాలను వేగవంతం చేయడానికి భాగస్వామ్యాలు' అనే థీమ్‌పై డబ్ల్యూఎస్డిఎస్ 2025 దృష్టి సారిస్తుంది. ఇది ప్రపంచ క్లైమేట్ సవాళ్లను, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (రాఆఉబ) పరిష్కరించడానికి భాగస్వామ్య ప్రయత్నాల అవసరాన్ని ప్రముఖంగా చాటిచెబుతుంది. ఎస్డీజీలను చేరుకోవడంలో ఉద్గారాలను తగ్గించాల్సిన తక్షణ అవసరాన్ని ప్రపంచం ఎదుర్కొంటున్నందున తీసుకోవాల్సిన చర్యలను ముందుకు నడిపించడానికి భాగస్వామ్యాల శక్తిపై ఈ సమ్మిట్ దృష్టి పెడుతుంది. ఈ సమ్మిట్ లో భారత ప్రభుత్వ పర్యావరణం, అటవీ, క్లైమేట్ ఛేంజెస్ శాఖ గౌరవనీయ మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్ ప్రారంభోపన్యాసం చేస్తారని భావిస్తున్నారు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను, పారిస్ క్లైమేట్ ఒప్పందాన్ని ఆమోదించి దశాబ్ద కాలం పూర్తయిన సందర్భంగా ఈ సమ్మిట్ జరుగుతోంది. ప్రారంభ, ముగింపు సమావేశాలతో పాటు, సమ్మిట్‌లో సుస్థిరమైన ఆర్థికం, ఇంధన పరివర్తనలు, ప్రకృతి, క్లైమేట్ నిబద్ధతలు, స్థితిస్థాపకత, ఆవిష్కరణలు, సుస్థిరమైన అభివృద్ధిని ప్రధాన స్రవంతి లోకి తీసుకురావడం వంటి అంశాలపై ఉన్నత స్థాయి సెషన్‌లైన ఏడు ప్లీనరీ సెషన్‌లు ఉంటాయి. ఈ సమ్మిట్‌లో 24 కి పైగా థీమాటిక్ ట్రాక్‌లు కూడా ఉంటాయి.డబ్ల్యూఎస్డిఎస్ 2025 ప్రపంచ నాయకులు, విధాన నిర్ణేతలు, శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు, యువ నాయ కులను ఒకచోట చేర్చి ఎస్డీజీలను వేగవంతం చేయడానికి అవసరమైన సందేశాలను చర్చిస్తుంది. ఇందులో భాగస్వామ్యాల పాత్ర, ఊఖ30 కోసం చర్చలు, ఇన్‌పుట్‌లు ఉంటాయి. ఇది ఆతిథ్యం ఇవ్వడానికి భారత్ బిడ్ చేసిన ఊఖ33కి దారితీస్తుంది. జాతీయంగా నిర్ణయించబడిన సహకారాలపై (ఔఆఅలు) ఆశయాలను పెంచడానికి చర్యలు తీసుకుంటుంది మరియు భారత్ గ్లోబల్ సౌత్‌కు నాయకత్వం వహిస్తుంది, ప్రస్తుత క్లైమేట్ యాక్షన్ సందర్భంలో ప్రపంచ బాటను నిర్దేశిస్తుంది.మీడియా సమావేశంలో టెరి (ఇఖీఐ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ విభా ధావన్ మాట్లాడుతూ, "భాగస్వామ్యాలు అనేవి పరి వర్తనదాయక క్లైమేట్ యాక్షన్‌కు మూలస్తంభాల లాంటివి. డబ్ల్యూఎస్డిఎస్ 2025లో, సరిహద్దులను అధిగమిం చే సమష్టి ప్రయత్నాలను ప్రేరేపించడం, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడం, సుస్థిర భవిష్యత్తు కోసం ప్రతిష్టాత్మక పరిష్కారాలను నడిపించడం మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. డబ్ల్యూఎస్డిఎస్ 2025 ఈ పొత్తులను ఏర్పరచుకోవడానికి, ప్రభావవంతమైన మార్పును నడిపించడానికి ఒక ముఖ్యమైన వేదికగా ఉపయోగపడు తుంది" అని అన్నారు."కీలక సుస్థిరత్వ లక్ష్యాలపై ప్రపంచం దారి తప్పుతున్నందున డబ్ల్యూఎస్డిఎస్ 2025 అనేది భాగస్వామ్యాలకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. మన భూగ్రహం తిరిగి కోలుకునేందుకు కార్యాచరణ మార్గాలను మనమంతా కలసి సృష్టించడానికి విభిన్న స్వరాలను ఏకతాటిపైకి తెస్తుంది" అని టెరి(ఇఖీఐ) డిస్టింగిష్డ్ ఫెలో శ్రీ అజయ్ శంకర్ అన్నారు."ఈ సమ్మిట్ మూడు రంగాలపై ఆశయాలు, కార్యాచరణను ముందుకు నడిపిస్తుంది: సుస్థిర అభివృద్ధిని వేగ వంతం చేయడం, ఊఖ30 కోసం కీలక సందేశాలను రూపొందించడం, క్లైమేట్ జస్టిస్‌ను నిర్ధారించడానికి ఔఆఅ 3.0 లో గొప్ప ఆశయం కోసం ఒత్తిడి చేయడం" అని డబ్ల్యూఎస్డిఎస్ క్యూరేటర్, టెరి(ఇఖీఐ) సీనియర్ ఫెలో డాక్టర్ షైలీ కేడియా నొక్కిచెప్పారు.డబ్ల్యూఎస్డిఎస్ 2025లో పాల్గొనే ప్రముఖ వక్తలలో క్లైమేట్ ఛేంజెస్ అంతర్ ప్రభుత్వ ప్యానెల్ చైర్ ప్రొఫెసర్ జిమ్ స్కీయా; ప్రపంచ బ్యాంకు దక్షిణాసియా ఉపాధ్యక్షుడు శ్రీ మార్టిన్ రైజర్; ఐరాస సస్టైనబుల్ డెవలప్ మెంట్ సొల్యూషన్స్ నెట్‌వర్క్ అధ్యక్షుడు ప్రొఫెసర్ జెఫ్రీ సాచ్స్; ఐక్యరాజ్యసమితిలో భారతదేశంలో ఐరాస రెసిడెంట్ కోఆర్డినేటర్ శ్రీ షోంబి షార్ప్; ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ సౌమ్య స్వామి నాథన్; ఫిన్నిష్ మెటరోలాజికల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ పెట్టేరి తాలాస్; నటి, నిర్మాత, ఎస్డీజీలకు సంబంధించి కోసం ఐరాస సెక్రటరీ జనరల్ అడ్వకేట్ శ్రీ దియా మీర్జా, యూఎన్‌ఈపీ గుడ్‌విల్ అంబాసిడర్ టాటా క్యాపిటల్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ మనీష్ చౌరాసియా; క్లైమేట్ గ్రూప్ సీఈఓ శ్రీ హెలెన్ క్లార్క్సన్; ఆసియా అభివృద్ధి బ్యాంకు డైరెక్టర్ శ్రీసుజాత గుప్తా; ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మౌంటైన్ డెవలప్ మెంట్ (ఎఅఎటూఆ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ పెమా గ్యామ్త్సో; నేచురల్ రిసోర్సెస్ డిఫెన్స్ కౌన్సిల్ గ్లోబల్ డివిజన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అమండా మాక్స్వెల్, డ్యూష్ గెసెల్స్‌చాఫ్ట్ ఫర్ ఇంటర్నేషనల్ జుసమ్మెనార్‌బీట్ (ఉఎజి) కంట్రీ డైరెక్టర్ డాక్టర్ జూలీ రెవియర్ ఉన్నారు.సుస్థిరతకు చేసిన కృషికి ప్రపంచ నాయకులను గుర్తించే సస్టైనబుల్ డెవలప్‌మెంట్ లీడర్‌షిప్ అవార్డు (రాఆఒం) ఈ సమ్మిట్‌లో ఒక ముఖ్యమైన అంశంగా ఉంటుంది. నాలెడ్జ్ డాక్యుమెంట్స్ ఆవిష్కరణలు, సమ్మిట్ కీలకమైన అంశాలను సంగ్రహించి, సంవత్సరం పొడవునా వాటాదారుల నిమగ్నతను ప్రోత్సహించే ఒఇబి4ఇజీటీబిష్ట్ర మ్యానిఫెస్టో ఇందులో ఉంటాయి.2001లో ఢిల్లీ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ సమ్మిట్‌గా స్థాపించబడిన డబ్ల్యూఎస్డిఎస్ ఉన్నత స్థాయి మంత్రిత్వ సమావేశాలు, ప్లీనరీలు, థిమాటిక్ ట్రాక్‌లు, హరిత ఆవిష్కరణలపై ప్రదర్శనల ద్వారా సమష్టి చర్యను సమీకరించ డం, సుస్థిరత చర్చలకు సంబంధించి ఒక ప్రధాన ప్రపంచ వేదికగా రెండు దశాబ్దాలకు పైగా వారసత్వాన్ని కలిగి ఉంది.

# మకరతోరణం మరియు అఖండదీపం సమర్పణ





కందనవోలు శ్రీశైలం యం. రామచంద్రరావు మరియు కుటుంబసభ్యులు, కృష్ణా జిల్లా వారు బంగారుపూత కలిగిన మకరతోరణాన్ని దేవస్థానమునకు సమర్పించారు. 250గ్రాముల బరువుగల ఈ మకరతోరణం విలువ సుమారు రూ. 24,45,000/-లని దాతలు పేర్కొన్నారు. అదేవిధంగా కొడాలి కృష్ణ చైతన్య, తెనాలి వారు వెండితో తయారు చేసిన అఖండ దీపపు సెమ్మెను సమర్పించారు. 8 కేజీల వెండితో తయారు చేయించిన ఈ అఖండ దీపపు సెమ్మె విలువ సుమారు 8,46,000/-అని దాతలు పేర్కొన్నారు. అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచనమండపంలో దాతలు మకరతోరణం మరియు అఖండదీపాన్ని ప్రధానార్చకులు కె. శివప్రసాద్స్వామి, యం. ఉమానాగేశ్వరశాస్త్రి, పర్యవేక్షకులు సి. మధుసూదన్ రెడ్డి, కె. అయ్యన్న, ఆలయ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సమర్పకులకు శ్రీస్వామివార్ల శేషవస్త్రం, ప్రసాదాలు అందజేయబడ్డాయి.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి..

## ఎమ్మెల్యే విరుపాక్షి కి వినతిపత్రం ఇచ్చిన ఏఐటీయూసీ..

కందనవోలు న్యూస్ఆలూరు.. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీల వేతనాలు పెంచాలని, ఆలూరు ఎమ్మెల్యే బుసనే విరుపాక్షి స్వగృహంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ తాలుక అధ్యక్షు కార్యదర్శి కృష్ణమూర్తి, రంగన్న మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2023 డిసెంబర్ నుండి 2024 జనవరి 22 వరకు అంగన్వాడి కార్యకర్తలకు వేతనాలు పెంచాలని పనిభారం తగ్గించాలని, రాజకీయ వేదింపు ఆపాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ మాట్లాడుతు, ఉద్యోగులకు గుర్తించాలని తదితర సమస్యలపై 42 రోజులు నిరావధిక సమ్మె చేసిన సందర్భంగా గత ప్రభుత్వం అనేక నిర్బంధాలు విధించి చివరకు ఎస్మా చట్టాన్ని కూడా తెచ్చింది చివరికి చర్చలు జరిపి ఒక ఒప్పందానికి రావడం జరిగిందని. సమ్మె జరిగిన 42 రోజుల సమ్మెకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చి అన్ని విధాల సహకరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ పవన్ కళ్యాణ్ సంపూర్ణ మద్దతు ఇవ్వడమే మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అధికారం వచ్చే ఎనిమిది నెలలు గడిచిన సమస్యలు ఏమి పట్టించుకోవడం లేదు కావున ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, ఈ బడ్జెట్ సమావేశాలకు మా వేతనాలు గురించి అసెంబ్లీలో చర్చించడానికి మీ వంతు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది. ఎమ్మెల్యే కచ్చితంగా అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఈ సమస్యపై పోరాడుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు ప్రమీల, శ్రీదేవి, జయలక్ష్మి, చిట్టెమ్మ, జయలక్ష్మి, సరస్వతి, రాణి, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు....



# సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం

## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్








కందనవోలు కర్నూలు, సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్ తెలిపారు.. సోమవారం స్థానిక బుధవారపేట, ఇందిరాగాంధీ నగర్ లో కోకో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పునరుద్ధరించిన అంగన్వాడి కేంద్రాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో జిల్లలోపలు రకాల అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని తెలిపారు ..పలు మల్టీ నేషనల్ కంపెనీలతో సమావేశమై సందర్భాలలో కర్నూలు జిల్లాలో కూడా సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరామన్నారు..అందులో భాగంగానే కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో పలు రకాల అభివృద్ధి పనులు చేశారన్నారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అదనంగా 2 మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు, అంగన్వాడి కేంద్రాల అప్గ్రేడేషన్ పనులు చేయడం జరిగిందని మంత్రి కో కో కోలా కంపెనీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు... రాయలసీమ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ ఎక్కువ శాతం పరిశ్రమలు వచ్చేందుకు ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.. ఇప్పటికే 8 నెలల్లో దాదాపు 6 లక్షల కోట్ల పైన పెట్టుబడులకు కమిట్మెంట్ అవ్వడం జరిగిందన్నారు.. దాదాపు 5 సంవత్సరాల్లో చేయాల్సిన పనులు కేవలం 8 నెలల్లోనే చేశామని, దీనికి ముఖ్య కారణం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు అన్నారు...సూపర్ 6 లో ఇచ్చిన హామీలన్నటిని అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చర్యలు తీసుకుంటున్నారన్నారు.. రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ కో కో కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సదరం క్యాంప్, ఓపి విభాగం వద్ద 2 మినరల్ వాటర్ ప్లాంట్లు, 2 చెత్త సేకరణ ఎలెక్ట్రిక్ వాహనాలను, అంగన్వాడి భవనాల పునరుద్ధరణ వంటి పలు రకాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు... జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మంత్రి కృషి చేస్తున్నారని, రానున్న రోజుల్లో జిల్లాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు.. తొలుత మంత్రి, కలెక్టర్ బుధవారపేట లోని పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించి కాసేపు చిన్నారులతో ముచ్చటించారు.. అనంతరం కో కో కోలా కంపెనీ ఆధ్వర్యంలో సేల్స్ అండ్ మార్కెటింగ్, డిజిటల్ లిటరసీ అంశాల్లో శిక్షణ ఇచ్చినవిద్యార్థులకు, మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు.. కార్యక్రమంలో కర్నూల్ ఆర్టీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కోకో కోలా కంపెనీ మేనేజర్ ముకుంద్ త్రివేది, తదితరులు పాల్గొన్నారు..

# ఈ నెల 23 న కాలినడకన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైలంకు పయనం

## రెండు వేల మందితో నల్లమల అడవిలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైలం పాదయాత్ర

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అడవిలో కాలినడకనపై ఆత్మకూరు పోలీసులు, అటవీ అధికారుల అప్రమత్తం.



కందనవోలు కర్నూలుఅష్టాదశ శక్తి పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రం రెండు ఒకే చోట వెలసి, భూకైలాసంగా విరాజిల్లుతూ, నిత్య పూజలందుకుంటూ భక్తుల కోర్కెలు తీరుస్తున్న శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనం కోసం శ్రీశైల పుణ్య క్షేత్రంకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కాలినడకన వెళుతున్నారు. తనతో పాటు సుమారు రెండు వేల మందితో ఈ నెల 23 వ తేదీన శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామం నుంచి నిషేదిత పులుల అభయారణ్యం ( కోర్ ఏరియా ) దట్టమైన నల్లమల గుండా కాలినడకన రెడ్డి రాజులు నిర్మించిన మెట్ల మార్గం ( తాపల గుండా ) శ్రీశైలం వెళ్ళనున్నారు. అడవిలోనే సుమారు 40 కిలోమీటర్లు సాగే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాదయాత్రకు అటవీ అధికారుల అనుమతి తో బైరెడ్డి అనుచరులు మూడు బృంధాలుగా ఏర్పడి అన్ని వసతులు చేస్తున్నారు. ఈ నెల 23 వ తేదీ ఉదయం 6 గంటలకు నల్లమల అరణ్య సమీపం గ్రామం వెంకటాపురంలో శ్రీ మల్లేశ్వరస్వామి, తదితర దేవతలకు ప్రత్యేక పూజలు చేసి, సమీపంలోని గోసాయికట్ట శ్రీ వీరాంజనేయస్వామికి విశేష పూజల అనంతరం కాలినడక మొదలై ముర్తుజావలి దర్గాలో కొబ్బరికాయకొట్టి, నాగలూటిచెంచు గూడెంలో గిరిజనులతో వారి సమస్యలపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశమై చెంచు విద్యార్థుల కు ఫలహారం అందించి సమీపంలోని బైర్లూటి అటవీ రేంజ్ పరిధిలోని ఫారెస్ట్ బేస్ క్యాంప్ వద్ద ఎంపీ శబరి, ఆమె వెంట కాలినడకన వచ్చే వారికి టిఫిన్ ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి నుంచి పురాతన నాగలూటి శ్రీ వీరభద్రస్వామి ఆలయం చేరుకొని అక్కడి కోనేరు భక్తుల పుణ్య స్నానం అనంతరం స్వామి వార్లకు పూజలు చేసి 1325 – 1448 కాలంలో రెడ్డి రాజులు కాలినడక భక్తుల కోసం నిర్మించిన తాపలు ( రాతి మెట్ల ) ద్వారా కొండపైకి నడిచి, అక్కడి నుంచి పంగిడి బీట్ వద్ద ఫారెస్ట్ బేస్ క్యాంప్ లో కొద్దిసేపు సేదతీరి అక్కడి నుంచి దట్టమైన అడవి మధ్యలో ఉన్న పెచ్చేరువు చెంచుగూడెంలో మధ్యాహ్నం భోజనం, కొద్దిసేపు విశ్రాంతి, అక్కడ నుంచి మఠం భావి, ప్రకృతి రమనీయమైన భీముని కొలను, అక్కడి నుంచి అతి కష్టంగా రెండు కిలోమీటర్లు చాలా జాగ్రత్తగా ఎగువకు కొండ ఎక్కి కైలాస ద్వారం చేరుకొని, పాలధారా , పంచదారా, హటకేశ్వరం, సాక్షి గణపతి, టోల్ గేట్ మీదుగా శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకుంటారు. మహా శివరాత్రి, కార్తీక పౌర్ణమి, ఉగాది ఉత్సవాల సందర్భంగా మహా రాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ జిల్లాల నుంచి లక్షలాది మంది శివ దీక్ష స్వాములు, భక్తులు ఈ నల్లమల అడవి మార్గం ద్వారా కాలినడక శ్రీశైలం చేరుకోవడం పూర్వం నుంచి వస్తోంది. అయితే గతానికి భిన్నంగా ప్రస్తుత నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రత్యేక చొరవతో కాలినడక భక్తుల కష్టాలు ప్రభుత్వానికి నివేదించి ప్రభుత్వం అనుమతితో రెవిన్యూ, పోలీస్, అటవీ, దేవాదాయ తదితర శాఖల సమన్వయంతో వెంకటాపురం నుంచి శ్రీశైలం వెళ్లే 40 కిలోమీటర్లు కాలినడకన వచ్చే లక్షలాది భక్తులకు ఆహారం, తాగునీరు, వైద్య సేవల కోసం కోర్ ఏరియాలో ( పులుల అభయారణ్యం) నిషేదిత ప్రాంతంలో 12 చోట్ల వసతులు కల్పించి, అవసర మైన భక్తులకు అందుబాటులో అంబులెన్సులు కూడా అందుబాటు లో ఉంచుతున్నారు . ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఈ మార్గం గుండా కాలినడకన వెళ్తూ శ్రీశైల మల్లన్న భక్తులకు అడవిలో ప్రభుత్వం అందిస్తున్న సేవలను పరిశీలించి అవసరమైన అదనపు సేవలకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లేలా ప్రణాళిక చేపట్టారు. కోర్ ఏరియాలో ( నిషేదిత ప్రాంతం ) ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి 40 కిలోమీటర్లు కాలినడకన అడవిలో వెళ్ళు తున్నారన్న సమాచారంతో ఆత్మకూరు అటవీ, పోలీస్ అధికారులు అప్రమత్తమై ముందస్తు ప్రణాళిక రూపొందిస్తున్నారు. శ్రీశైలం వెళ్ళుటకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రూటు మ్యాపువెంకటాపురం నుంచి అడవి మార్గము (6 కి.మీ.)గోసాయికట్ట వీరాంజనేయస్వామి గుడి అడవి మార్గము (9 కి.మీ.)నాగలూటి వీరభద్రస్వామి దేవాలయము (తాపలు )మెట్ల మార్గము (8 కి.మీ.)దామెర్ల కుంట (వన్యప్రాణుల ఆవాసము) అడవి మార్గము (2 కి.మీ.) నల్లమల దట్టమైన అరణ్యం మధ్యలో ఉన్న పెద్ద చెరువు చెంచు గూడెం కొండ మార్గము (6 కి.మీ.)మఠం బావికొండ మార్గము (3 కి.మీ.) ప్రకృతి రమనీయమైన భీముని కొలను మెట్ల మార్గము 2 కి.మీ. చాలా జాగ్రత్తగా ఎగువకు అతి కష్టంగా కొండ ఎక్కవలయును కైలాస ద్వారము రోడ్డు మార్గము (4 కి.మీ.)శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానము మొత్తం 40 కిలోమీటర్లు కాలినడక మార్గం ముగింపు.

## వివాహ వేడుకలో పాల్గొన్న జడ్పిటీసి లింగప్ప..



కందనవోలు న్యూస్..హాలహర్వి మండలం చింతకుంట గ్రామంలో ఓ నూతన జంట పెళ్లి వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించిన హాలహర్వి జడ్పిటిసి లింగప్ప ఈ సందర్భంగా లింగప్ప మాట్లాడుతూ ఈ నూతన వధూవరులు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని సుఖశాంతులతో ఉండాలని భగవంతుడి ఆశీర్వాదం నిండుగా వీరుపై ఉండాలని ఆశీర్వదించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమం రమేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు..

## గెలుపోటములు క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలి: పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

కందనవోలు కర్నూలుకల్లూరు అర్బన్ 28 వ వార్డ్ పందిపాడు గ్రామంలో మహా శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి ,మాజీ ఎంపీపీ వాకటి మాదేశ్,పందిపాడు గ్రామం నాయకులు శేఖర్ చౌదరి,అయ్యపు రెడ్డి,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# మాదకద్రవ్యాలు వద్దు

### - ఆరోగ్యమే ముద్దు డైఫీ మాదకద్రవ్యాల నిర్మూలన బాధ్యత అందరూ ముందుకు రావాలి




కందనవోలు కడప చెడు వ్యసనాలకు ఉద్యోగ భవిష్యత్తు ఉన్నటువంటి విద్యార్థులు చేసుకోవద్దని ప్రొద్దుటూరు డిఎస్పి భావన తెలిపారు డి ఎఫ్ ఎఫ్ ఐ కడప జిల్లా కమిటీ ముద్రించిన . ఆరోగ్యమే ముద్దు ప్రారంభించిన ప్రొద్దుటూరు డిఎస్పి కార్యాలయంలో భావన మాట్లాడుతూ ఆవిష్కరించిన తర్వాత ఆరోగ్యమే మహాభాగ్యము ప్రస్తుతానికి మత్తు పదార్థాలపై బానిస అయినటువంటి వారి జీవితాలు నాశనం అయిపోతున్నాయని యువత మత్తు పదార్థాలు పై బానిస అవుతున్నారని చాలామంది తల్లిదండ్రులు డీఎస్పీ భావన చెప్పడం జరిగిందని విద్యార్థులు మాదకద్రవ్యాలకు లోను కావద్దని పూర్తి నిర్మూలన చేస్తామని, ప్రభుత్వం వారు, ఇటు పోలీసు యంత్రాంగం, కృషి చేస్తుందని. ఎవరైనా అమ్మిన, మత్తు పదార్థములు తీసుకున్న. వారి మీద తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని కార్యక్రమం చేస్తున్నటువంటి డివైఎఫ్ఐ ఇంత మంచి కార్యక్రమం చేస్తున్నటువంటి అభివందనలు తెలియజేశారు

# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించండి



## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 14 వినతులు



కందనవోలు కర్నూలునగరంలో పలు సమస్యలు దృష్టికి వచ్చినప్పటికీ అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి 14 వినతుల రాగ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన విన్నపాల్లో కొన్ని..1. నగరపాలక పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న 200 మంది తాత్కాలిక కార్మికుల వేతనాలు 15 వేలకు పెంచాలని, బకాయిలు వెంటనే చెల్లించాలని, పని భారం ఎక్కువగా ఉన్నందున కార్మికుల సంఖ్య 400కు పెంచాలని, పిఎఫ్, ఈయస్ఐ సక్రమంగా జమ చేయాలని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.వి. నారాయణ నేతృత్వంలో కార్మికులు వినతిపత్రం సమర్పించారు. 2. వెంకటరమణ కాలనీ 2వ లైన్‌లో పూడికతీత పనులు చేపట్టాలని, ఖాళీ స్థలంలో చెత్తాచెదారం తొలగించాలని స్థానికులు వై.రాజేంద్ర, బి.వీరేంద్ర కుమార్ విన్నవించారు. 3. బిర్లా కాంపౌండ్‌లోని విష్ణు అపార్ట్మెంట్ నందు కోతుల బెడద ఎక్కువ ఉందని స్థానికులు సి.మంజుల, ప్రకాష్ బాబు తదితరులు విన్నమించారు. 4. ల్యాండ్ మార్క్ అవెన్యూ వెంచర్ నందు పైప్‌లైన్ ఉంది గానీ, నీటి సరఫరా లేదని, సరఫరాకు చర్యలు తీసుకోవాలని స్థానికులు మధు, అశోక్, తదితరులు కోరారు. 5. 19 వార్డు మారుతి నగర్ జ్యూడిషియల్ ఎంప్లాయీస్ కాలనీలో రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు హబీబున్నీసా, మహబూబ్ సాహెబ్ విన్నవించారు. 6. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ 217/1, 217/3 సర్వే భూముల్లో ప్రభుత్వం తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చిందని, అందులో తాము ఇళ్లను సైతం నిర్మించుకుని 15 సంవత్సరాలుగా 100 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, అయితే ఎలాంటి మౌలిక వసతులు లేవని, తమకు తాగునీటి సౌకర్యం, రహదారులు, మురుగు కాలువలు, ప్రాథమిక పాఠశాలల, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానికులు శారద, శ్రీదేవి, మంజుల తదితరులు కోరారు. 7. విఠల్ నగర్ నందు పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేపట్టాలని, కాలనీ మురుగు కాలువను ప్రధాన మురుగుకలోకి అనుసంధానం చేయాలని స్థానికులు సి. కేదార్నాథ్ విన్నవించారు. 8. లేపాక్షి నగర్ నందు మురుగు బయటకు వెళ్లేందుకు ఆస్కారం లేనందున, తమ కాలనీలోని మురుగు కాలువను ఎఫ్‌సిఐ కాలనీ 2 వరకు పొడిగించాలని స్థానికులు రామన్నాయుడు, శ్రీనివాసులు తదితరులు కోరారు.

## పత్తికొండలో కన్నుల పండువగా వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం...

### రథోత్సవం లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు, ఎం.ఎల్.ఏ కే.ఈ శ్యామ్ కుమార్

కందనవోలు కర్నూలుకర్నూలు జిల్లా పత్తికొండ శ్రీ మాద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం కన్నుల పండువగా సాగింది.. రథోత్సవం కార్యక్రమంలో ఎం.పి బస్తిపాటి నాగరాజు, ఎం.ఎల్.ఏ కే.ఈ శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి రథానికి ఎం.పి, ఎం.ఎల్.ఏలీలు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి రథాన్ని లాగారు...అంతకుముందు టీడీపీ కార్యాలయం నుంచి తేరు బజార్ లోని స్వామి వారి రథం వరకు ర్యాలీ నిర్వహించారు.. ఈ ర్యాలీలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ...కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

కందనవోలు కర్నూలుకర్నూలు నగరంలోని కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ ను కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి



తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తగిన సూచనలు, సలహాలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. నేను సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో ప్రజలకు , విద్యార్దులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా చేయాలని ఆదేశించారు.వివిధ కేసులలో పట్టు బడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలన్నారు. యు ఐ కేసులు తగ్గించాలన్నారు. రాత్రి గస్తీ బాగా పెంచాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల పై ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్ ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ సిఐ మధుసూదన్ గౌడ్, ఎస్సైలు షమీర్ భాషా, చంద్రశేఖర్, గోపినాథ్ , పోలీసుసిబ్బంది ఉన్నారు.

## కడప కమ్మ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది

కందనవోలు కడప దీనికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి టిడిపి పార్టీ బ్యూరో సభ్యులు రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు కమ్మ సంక్షేమానికి నూతన అధ్యక్షుడిగా పల్లెనేని నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా వేలూరు రవీంద్ర, కోశాధికారిగా కొల్లి రామ సుకుమార్, పూర్ణచంద్రరావు, సుధాకర్ లతోపాటు మిగిలిన కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు అన్ని విధాల ఆదుకుంటామని చెప్పడం జరిగింది మనమందరము ఐక్యంగా ఉండి వారు చెప్పడం జరిగింది



కందనవోలు



# సంపాదకీయం

## అవినీతి అంతం ఎప్పుడు

ప్రపంచంలోని అత్యంత అవినీతి దేశాల జాబితాను ప్రతి సంవత్సరం "ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ "విడుదల చేస్తుంది. ఈ సంస్థ అంతర్జాతీయంగా అవినీతికి వ్యతిరేకంగా పనిచేస్తోంది.అవినీతి సూచిక 2024(కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ (అఖఎ))ను విడుదల చేసింది. ప్రభుత్వ రంగంలో అవినీతి ఎంతవరకు ఉందో సంబంధిత నిపుణులు, వ్యాపారవేత్తలు అంచనా వేస్తారు. దాని ఆధారంగా దేశాలకు స్కోరును ఇస్తారు. ఆ స్కోర్ ఆధారంగా ఈ సూచికను రూపొందిస్తారు. ప్రపంచవ్యాప్తంగా అవినీతి ఒక తీవ్రమైన, ప్రమాదకరమైన సమస్యగా కొనసాగుతున్నట్లు ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ పేర్కొంది. మొత్తం 180 దేశాలకు ర్యాంకులు కేటాయించిన ఈ సూచికలో.. 0 నుంచి 100 వరకు స్కోర్లు ఉంటాయి. ఆ స్కోరు ఆధారంగా ర్యాంకు కేటాయించబడుతుంది. ప్రభుత్వ రంగంలో చోటుచేసుకున్న అవినీతి ఆధారంగా సీపీఐ అవినీతి స్థాయిని సున్నా(అత్యంత అవినీతి) నుంచి 100(అస్సలు అవినీతి లేనిది) స్కోరు ఇచ్చింది.అయితే ఇందులో ఎక్కువ, తక్కువ అవినీతి జరిగే దేశాలు ఉన్నాయి. 2024 సంవత్సరానికి కరప్షన్ ప్రిస్పిటివ్ ఇండెక్స్ ప్రకారం.. డెన్మార్క్ ప్రపంచంలోనే అతి తక్కువ అవినీతి దేశంగా నిలిచింది. తరువాత ఫిన్లాండ్, సింగపూర్, న్యూజిలాండ్ దేశాలు ఉన్నాయి. ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదిక భారతదేశాన్ని 96వ స్థానంలో నిలిపింది. గత సంవత్సరం ర్యాంక్ కంటే మూడు స్థానాలు వెనుకబడి ఉంది.నిపుణులు, వ్యాపారవేత్తల ప్రకారం.. ప్రభుత్వ రంగ అవినీతి స్థాయిలను బట్టి ఈ సూచిక 180 దేశాలు, భూభాగాలను ర్యాంక్ చేస్తుంది. జీరో నుండి 100 వరకు స్కేల్ను ఉపయోగిస్తుంది. ఇక్కడ "జీరో" అనేది అత్యంత అవినీతి, "100" ఉంటే ఎలాంటి అవినీతి లేదని అర్థం. 2024 నివేదిక ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలో అవినీతి ప్రమాదకరమైన సమస్య అని హైలైట్ చేసింది. కానీ చాలా దేశాలలో మంచి కోసం మార్పు జరుగుతోంది.కరెప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్లో ఇండియా కేవలం 39 పాయింట్లు మాత్రమే సాధించింది. దీంతో అవినీతి అవగాహన సూచికలో భారత్ 93వ స్థానంలో నిలిచింది. ఇంతకు ముందుకూడా భారత్ ఇదే స్థానాల్లో ఉంది. 2022కి, 2023కి ఇండియాలో అవినీతిలో పెద్దగా ఏమీ మారలేదని నివేదిక చెబుతోంది. 2023లో భారతదేశం ర్యాంక్ 93గా ఉంది. భారతదేశ పొరుగు దేశాలలో, పాకిస్తాన్ (135), శ్రీలంక (121) వాటి తక్కువ ర్యాంకింగ్లతో ఇబ్బంది పడుతుండగా, బంగ్లాదేశ్ 149 వద్ద మరింత వెనుకబడి ఉంది. ఈ ర్యాంకింగ్లో చైనా 76వ స్థానంలో ఉంది. అమెరికా, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యాల నుంచి రష్యా, వెనిజులా వంటి నిరంకుశ దేశాల వరకు అనేక దేశాలు దశాబ్దానికి పైగా అత్యంత దారుణమైన ర్యాంకింగ్ను ఎదుర్కొన్నాయి.అమెరికా 69 పాయింట్ల నుండి 65కి పడిపోయి, గతంలో 24వ స్థానంలో నుంచి 28వ స్థానానికి చేరుకుంది. ఇతర పాశ్చాత్య దేశాలలో ఫ్రాన్స్ నాలుగు పాయింట్లు దిగజారి 67కి చేరుకోగా, జర్మనీ మూడు పాయింట్లు దిగజారి 75కి, మూడు స్థానాలు దిగజారిన కెనడాతో సమానంగా ఉంది.అవినీతి అంటే లంచం ఇవ్వడవే కాదు. ఈ సూచికను రూపొందించేటప్పుడు చాలా విషయాలు అవినీతిలో భాగంగా పరిగణిస్తారు. సీపీఐ ఇండెక్స్ 2024 ప్రకారం భారతదేశం 38 స్కోరుతో 96 స్థానంలో నిలిచింది. గతేడాదితో పోలిస్తే భారత్ లో అవినీతి పెరిగినట్లు ఈ సూచి ప్రకారం తెలుస్తోంది. గతేడాది భారత్ 39 స్కోరుతో 93వ స్థానంలో నిలవగా.. ఈ సారి మూడు స్థానాలు దిగజారి 96కు చేరింది. భారతదేశం 2023లో 39, 2022లో 40 స్కోరును పొందింది. గత 10 సంవత్సరాల భారత గణాంకాలను పోలిస్తే దేశంలో అవినీతి పెరిగిపోయింది. 2014లో భారత్ 85వ స్థానంలో ఉండగా.. పదేళ్లలో భారత్ 11 స్థానాలు దిగజారి 96వ స్థానానికి చేరుకుంది.సీపీఐ ఇండెక్స్ 2023 నివేదికలో భారతదేశం 39 స్కోరుతో 93వ స్థానంలో నిలిచింది. ఓవరాల్గా చూసుకుంటే భారత్ స్థానంలో ఎలాంటి మార్పు లేదని నివేదిక తెలిపింది. 2022లో ఇండియా ఓవరాల్ స్కోర్ 40 కాగా, 85వ ర్యాంకులో ఉంది. పాకిస్థాన్ 29, శ్రీలంక 34 ర్యాంకులతో ఉన్నాయి. ప్రపంచబ్యాంక్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం, ప్రైవేట్ రిస్క్, కన్సల్టింగ్ కంపెనీలు, థింక్ ట్యాంకులు సహా మరో 13 ఇతర వనరుల నుంచి డేటాను సేకరించి ట్రాన్స్పరెన్స్ ఇంటర్నేషనల్ ఈ నివేదికను విడుదల చేసింది.భారత పొరుగు దేశాలలో చైనా 43 పాయింట్లతో 76వ స్థానంలో నిలిచింది. పాకిస్థాన్ 2023లో 133వ స్థానంలో ఉండగా.. తాజా సూచికలో దాని ర్యాంకింగ్ 2 పాయింట్లు తగ్గి 135కి చేరుకుంది. పాకిస్థాన్ 2024లో కేవలం 27 పాయింట్లు మాత్రమే సాధించింది. గతేడాది పాకిస్థాన్ పాయింట్లు 29 మాత్రమే. శ్రీలంక ర్యాంకింగ్ 121వ స్థానంలో ఉండగా.. బంగ్లాదేశ్ లో కూడా అవినీతి పెరిగి 149వ స్థానానికి చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా పనిచేయడంలో అవినీతి ఒక ప్రధాన అడ్డంకిగా మారుతోందని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ పేర్కొంది. రికార్డు స్థాయిలో గ్లోబల్ వార్మింగ్, ఆకస్మిక వాతావరణ మార్పులు, ప్రజాస్వామ్యంలో క్షీణత, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పు నాయకత్వంలో క్షీణత ఉన్నాయి. ఈ పరిస్థితిలో ప్రపంచం వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లలేకపోతోంది. అవినీతి ఆ పోరాటాన్ని మరింత కష్టతరం చేస్తోంది.ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, ప్రభుత్వ కార్యాలయాల వ్యక్తిగత వినియోగం, ప్రభుత్వ రంగంలో పెరుగుతున్న అవినీతి, ప్రభుత్వ రంగంలో అవినీతిని ప్రోత్సహించే నిబంధనలను అమలు చేయడం, సివిల్ సర్వీస్లో బంధువుల నియామకం, అవినీతి కేసుల నమోదు, అలాగే సంబంధిత వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఇలా ఎన్నో రకాల విషయాలను పరిగణలోకి తీసుకుని జాబితాను తయారు చేసి విడుదల చేస్తారు

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...



### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

కందనవోలు కర్నూలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 102 ఫిర్యాదులు. × ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొుక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) రూ. 3 లక్షల 50 వేలు తీసుకొని అగ్రికల్చర్ డెవలప్మెంట్ కో – ఆపరేటివ్ సోసైటిలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి నమ్మించి వెంకటాపురం కు చెందిన శేఖర్ , సుధాకర్ లు మోసం చేశారని దేవనకొండ మండలం, బేతపల్లి గ్రామం కు చెందిన రాజ శేఖర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 2) రూ. 2 లక్షల 80 వేలు తీసుకొని నకిలీ ఇళ్ళ పట్టాలు ఇప్పించి రమేష్ అనే వ్యక్తి మోసం చేశాడని పెద్దకడుబూరు కు చెందిన బోయ నరసింహులు ఫిర్యాదు చేశారు. 3) కొడుకు రాజేష్ ప్రతి రోజు మద్యం సేవించి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, కౌన్సిలింగ్ చేయాలని కర్నూలు, జోహారాపురం కు చెందిన నాగరాజు ఫిర్యాదు చేశారు. 4) కర్నూలు ఎన్టీఆర్ బిల్డింగ్స్ కు చెందిన మునాఫ్ అనే వ్యక్తి నాతో వివాహేతర సంబంధం ఏర్పరచుకుని రూ. 4 లక్షలు, 5 తులాల బంగారు తీసుకొని అన్యాయం చేశాడని కర్నూలు కు చెందిన నందిని ఫిర్యాదు చేశారు.5) కర్నూలుకు చెందిన వీరస్వామి రూ. 8 లక్షలు, 5 తులాల బంగారు తీసుకొని హోంగార్డు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేశాడని కర్నూలు, ఆర్ కె స్ట్రీట్ కు చెందిన నాగరాజు ఫిర్యాదు చేశారు. 6) పాత కక్షల పేరుతో పోలకల్లు కు చెందిన సుంకన్న, శామ్ సోన్ , ఇతరులు కలిసి నన్ను కొట్టి, కిడ్నాప్ చేసి రూ. 1 లక్ష 50 వేలకు కర్నూలు, కొత్తబస్టాండ్ దగ్గర ప్రామిసరి నోటు రాయించుకుని మోసం చేసి వదిలి వేశారని కర్నూలు, సోమిశెట్టి నగర్ కు చెందిన రాజు ఫిర్యాదు చేశారు. 7) కుమ్మరి నాగేష్ బ్యాంకు ఎజెంట్ గా పని చేస్తున్నానని, అగ్రిమెంట్ రాసుకుని నా కారు ను నెల బాడుగకు తీసుకున్నాడు. నాలుగు నెలల బాడిగా ఇవ్వకుండా తిరిగి వేరే వారికి కారును తాకట్టు పెట్టి మోసం చేశాడని కర్నూలు, గౌలిగేరికి చెందిన బి. లాలన్న ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ట్రైనీ డిఎస్పీ ఉషశ్రీ, సీఐలు శ్రీనివాస నాయక్ , శివశంకర్ పాల్గొన్నారు.

# రైతుల కు గిట్టుబాటు ధర కల్పించండి

### ఏపీ రైతు సంఘం డిమాండ్ చేశారు



కందనవోలు న్యూస్ హాలహర్వి మిరప పంటకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతును ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి హనుమంతు, హాలహర్వి మండల కార్యదర్శి ధనంజయ్, మండల నాయకులు విటల్ ,డిమాండ్ చేశారు. సోమవారం హాలహర్వి తాశీహాల్దార్ కార్యాలయం ముందు మిరప రైతులతో ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో పశ్చిమ ప్రాంతం మిరప పంటను ఎక్కువగా సాగు చేశారని సుమారుగా లక్ష ఎకరాలకు పైగా మిరప పంట వేశారని ఈ సంవత్సరం సరైన వర్షాలు లేక సరైన దిగుబడి రాలేదని అదేవిధంగా మిరప పంటకు రకరకాల తెగులు వల్ల పంట సరిగా రాలేదని పండిన పంటకు కూడా ఈ సంవత్సరం సరైన గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితి ఉందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుందని మిరప పంటకు మద్దతు ప్రకటించాలని బ్యాడిగరకం మిరప పంటకు ఎకరాకు 50000/– రూ , గుంటూరు మిరపకు 25 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తాశీహాల్దార్ నజ్మ భాను కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచనూరు, అర్థగేరి ,మేదేహాల్, పచ్చారపల్లి , గుళ్యం గ్రామాల నుండి తదితరులు రైతులు రామాంజిని, నాగన్న గౌడు, లింగన్న ,ఈరన్న ,హెచ్ ఈరన్న, ఎం సుధాకర్, కేదార్ గౌడ్ ,మల్లయ్య, బల్లారప్ప ,మణికంఠ, రవి, అన్ని గ్రామాల మిర్చి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రీఓపెన్ అయిన ప్రజా దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి



### పిజిఆర్ఎస్ కు 187 దరఖాస్తులు.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల, కలెక్టరేట్ కందనవోలుప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో నిర్ణీత కాల వ్యవధిలోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. 67 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వెంటనే క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులకు సరైన రీతిలో పరిష్కార మార్గాలు చూపాలని సంబంధిత ఆర్డీఓలు, సర్వే అధికారులు, జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులు రీఓపెన్ కాకుండా సంబంధిత అధికారులు ప్రజా సమస్యలను నిర్ణీత వ్యవధిలోపు పరిష్కరించి తప్పనిసరిగా అర్జీదారునికి పరిష్కార నివేదికను అందజేసి అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు. జిల్లాలో ఇంకా 7,644 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని పెండింగ్లో ఉన్నాయని వీటన్నింటిని బియాండ్ ఎస్ఎల్ఎ లోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ దరఖాస్తుల తో పాటు రెవెన్యూ సదస్సులు, రీసర్వేకు సంబంధించిన దరఖాస్తులు కూడ అధికంగా పెండింగ్ లో ఉన్నాయని వీటన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించి నేపథ్యంలో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలు, తాసిల్దార్లను ఆదేశించారు.పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.×నంద్యాల పట్టణంలోని కోట వీధికి చెందిన గోవిందమ్మ తనకు తల్లితండ్రులు లేరని తన తమ్ముడి ఆరోగ్యంతో పాటు తన ఆరోగ్య పరిస్థితి సరిగా లేని కారణంగా పెళ్లి చేసుకోలేదని ఎలాంటి జీవనాధారం లేని తనకు ఒంటరి మహిళా పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు నంద్యాల పట్టణానికి చెందిన షాహిన తన భర్త అనారోగ్య కారణంగా వర్ణించి ఉన్నారని తనకు ఇద్దరు పిల్లల సంతానం ఉందని బాడుగ ఇంట్లో జీవనం సాగిస్తున్న తనకు మంజూరు చేస్తున్న వితంతువు పెన్షన్ తో జీవనం కొనసాగిస్తున్నానని తనకు సొంత ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు× నంద్యాల జిల్లా మిడ్తురూ మండలం చెరకుచెర్ల గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలకు 20 వ నెంబరు డీలరు చౌకదుకాణంలో అవసరమైన రేషన్ బియ్యం దాదాపు 2 సంవత్సరాల నుండి పంపిణీ చేయడం లేదని మాకు రావాల్సిన రేషన్ బియ్యం ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.×ఇంకా ఈ కార్యక్రమంలో 187 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఏల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష




కందనవోలు కర్నూలు సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిలాని భాష గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని వాటిని వెంటనే అమలు చేయాలని కోరుచూ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు రేపు 18.2.2025వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్లేట్లు గరిటలతో శబ్దం చేస్తూ నిరసన కార్యక్రమం జరుగునని ఈ కార్యక్రమమునకు అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, అనుబంధ సంస్థల నాయకులు, సిటీ కాంగ్రెస్ కమిటీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనవలసిందిగా జిలాని భాష పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు కే వెంకటరెడ్డి, షేక్ రియాజుద్దీన్, ఖాద్రి పాషా, అనంతరత్నం మాదిగ, ఈ లాజరస్, ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న, ఆర్ ప్రతాప్ వశీభాష, మా భాష, అభి నాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

**పోలీసు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 64 ఫిర్యాదులు. విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం...... పిజిఆర్ఎస్ ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి...**

నంద్యాల క్రైమ్ కందనవోలు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ యుగంధర్ బాబు నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదిదారుల నుంచి 64 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

# ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

కందనవోలు కడప ప్రజా ఫిర్యాదులు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఈ. జి అశోక్ కుమార్ ఐపీఎస్ ఫిర్యాదుల పరిష్కార వేదిక( పి. జి. ఆర్. ఎస్ ) లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల స్పందించి సత్వరం తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఇది అశోక్ కుమార్



ఐపిఎస్ పోలీస్ అధికారులు ఆదేశించారు స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ సోమవారం ప్రజా ప్రజా పరిష్కార వేదిక( పబ్లిక్ గ్రీవెన్స్ రీ డ్రెస్సెస్ సిస్టం) జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యల విని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు వారి సమస్యలను సమస్యల పరిష్కరించాలని సూచించారు ' ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఐపీఎస్ పోలీస్ అధికారులు కాసేది ఆదేశించారు దూర ప్రాంతం నుంచి వచ్చే క్రియాదారులకు సిబ్బంది సహాయం చేసి తమ సమస్య శాంతంగా వినండి సహాయం చేయండి ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ( అడ్మిన్ ) కే ప్రకాష్ బాబు డి. టీ. సి. డి. ఎస్పీ అబ్దుల్ కరీం, మహిళ పి. ఏ ఎస్ డి. ఎస్పీ రమాకాంత్ పాల్గొన్నారు

# స్పోర్ట్స్ న్యూస్

## కొత్త వివాదానికి తెరలేపిన పాకిస్థాన్.. కనిపించని భారత్ జెండా..!



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఈ నెల 19న మొదలుకానున్నది. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వబోతున్నది. ప్రారంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో ఆతిథ్య పాకిస్థాన్ తలపడనున్నది. అయితే, భారత్ జట్టు మ్యాచులన్నీ దుబాయిలో ఆడుంది. ఐసీసీ ఈవెంట్ హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ వెంట్‌కు ముందు పాకిస్థాన్ కొత్త వివాదానికి తెరలేపింది. అయితే, ఐసీసీ నిబంధనల ప్రకారం ఏదైనా టోర్నీ జరుగుతున్న సమయంలో.. టోర్నీలో పాల్గొనే జట్లకు సంబంధించిన జెండాలను ఎగుర వేయాల్సి ఉంటుంది. చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా కరాచీ స్టేడియంలో భారత జెండాను పాకిస్థాన్ ఎగుర వేయలేదు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పలువురు పాక్ చర్యలపై మండిపడుతున్నారు.కరాచీ స్టేడియంలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ ఇంగ్లాండ్ జట్ల మ్యాచ్‌లు జరుగనున్నాయి. టోర్నీలో పాల్గొంటున్న ఏడు దేశాల జెండాలను కరాచీ స్టేడియంపై కనిపించాయి. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కరాచీ స్టేడియంలో షెడ్యూల్ చేయలేదు. అయినా.. ఆ రెండు దేశాల జెండాలను మాత్రం ఎగుర వేశారు. వాస్తవానికి భద్రతా కారణాలను చూపుతూ భారత జట్టు చాంపియన్స్ ట్రోఫీ కోసం పాక్‌కు వెళ్లేందుకు నిరాకరించింది. దాంతో ఐసీసీ టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు పాకిస్థాన్‌ను ఒప్పించింది. భారత్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే.. దుబాయిలోనే ఫైనల్ జరుగుతుంది. లేకపోతే పాక్‌లో జరుగుతుంది. బీసీసీఐ, పీసీబీ, ఐసీసీ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం.. భారత్ ఆతిథ్యం ఇవ్వనున్న ఐసీసీ ఈవెంట్స్‌లో సైతం పాకిస్థాన్ హైబ్రిడ్ మోడల్‌లోనే ఆడుతుంది.

## చాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియాకు షాక్..! ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డ స్టార్ క్రికెటర్..!

ఐసీసీ చాంపియన్ ట్రోఫీ పాకిస్థాన్‌లో ఈ నెల 19 నుంచి మొదలుకానున్నది. టీమిండియా తన మ్యాచులన్నీ దుబాయి వేదికగా ఆడనున్నది. చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తొలి మ్యాచ్‌ను 20న బంగ్లాదేశ్‌తో ఆడనున్నది. మెగా ఈవెంట్‌కు ముందు టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డాడు. మోకాలి గాయంతో బాధపడుతున్నాడు. ప్రాక్టీస్ సెషన్‌లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా వేసిన బంతిని పంత్ భారీ షాట్ ఆడేందుకు యత్నించాడు. అయితే, బంతిని ఎడమ మోకాలిని తాగింది. దాంతో పంత్ నొప్పితో విలవిలలాడిపోయాడు. వెంటనే ఫిజియో కమలేష్ జైన్ ప్రాథమిక చికిత్స అందించాడు. ఆ తర్వాత గాయం పరిస్థితిని అంచనా వేసేందుకు నెట్స్ నుంచి బయటకు తీసుకువచ్చారు. మొదటల్లో కాస్త నొప్పి ఎక్కువగానే ఉన్నా.. గాయం అంత తీవ్రంగా ఏమీ లేదని తెలుస్తుంది. కొద్దిసేపటి తర్వాత మళ్లీ పంత్ ప్యాడ్స్ ధరించి ప్రాక్టీస్ కోసం నెట్స్‌లో చేరాడు. డ్రెస్సింగ్ రూమ్ నుంచి నెట్స్‌కు చేరుకొని.. అక్షర్ పటేల్‌తో సరదాగా కనిపించాడు. పంత్ తొలిసారిగా చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తరఫున బరిలోకి దిగబోతున్నాడు.చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచులన్నీ దుబాయి ఇంటర్నేషనల్ స్టేడియంలో ఆడుతుంది. 20న బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడుతుంది. 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో ఆడుతుంది. గ్రూప్-ఏ, గ్రూప్-బీలో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సెమీస్‌కు వెళ్తాయి. ఇదిలా ఉండగా టీమిండియా ఇప్పటి వరకు రెండుసార్లు చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. 2002లో శ్రీలంకతో సంయుక్త విజేతగా నిలిచింది. 2013లో భారతదేశం ఐదు పరుగుల తేడాతో ఆతిథ్య ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఇదిలా ఉండగా.. చాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయి చేరిన ఆటగాళ్లు ప్రాక్టీస్ ప్రారంభించారు. కటక్‌లో ఇంగ్లాండ్‌పై సెంచరీ చేసిన కెప్టెన్ రోహిత్, చివరి మ్యాచ్‌లో అర్ధ సెంచరీతో రాణించిన విరాట్ కోహ్లీ మంచి మూడ్‌లో కనిపించారు. బ్యాట్స్‌మెన్ నెట్ ప్రాక్టీస్ సమయంలో హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, పంత్‌తో ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ ప్రాక్టీస్ చేయించాడు. మహమ్మద్ షమీ బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్‌తో ఎక్కువ సమయం గడిపాడు.



## ముంబై ఇండియన్స్ షెడ్యూల్ ఇదే.. ఆ జట్టుతోనే తొలి మ్యాచ్!

భారత క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 సీజన్ షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. ఈ సారి చాలా ముందుగానే ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు తెరలేవనుంది. మార్చి 22నుంచి మే 25 వరకు ఈ ధనాధన్ లీగ్ అభిమానులను అలరించనుంది. మొత్తం 65 రోజుల పాటు 74 మ్యాచ్‌లతో ఈ క్రికెట్ పండుగ సాగనుంది. ఐపీఎల్‌లోనే మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్ అయిన ముంబై ఇండియన్స్.. తమ తొలి మ్యాచ్‌ను మరో సక్సెస్ టీమ్ అయిన చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది.చెన్నై వేదికగా మార్చి 23న ఈ మ్యాచ్ జరగనుంది. ఈ రెండు జట్లు ఐపీఎల్‌లో ఐదేసి టైటిళ్లు గెలిచిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 లీగ్ దశలో ముంబై ఇండియన్స్ మొత్తం 7 మ్యాచ్‌లు ఆడనుంది. హోమ్ గ్రౌండ్‌లో ,ప్రత్యర్థి వేదికపై ఏడేసి మ్యాచ్‌ల్లో బరిలోకి దిగనుంది. ఐపీఎల్ సీడింగ్‌లో గ్రూప్-బీలో ఉన్న ముంబై ఇండియన్స్.. సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్, లక్నోలతో రెండేసి మ్యాచ్‌లు ఆడనుంది. గ్రూప్-ఏలో ఉన్న కేకేఆర్, ఆర్‌సీబీ, రాజస్థాన్ రాయల్స్, సీఎస్కే, పంజాబ్ కింగ్స్‌లతో ఒక్కో మ్యాచ్‌లో తలపడనుంది.మార్చి 23: సీఎస్కే వర్సెస్ ముంబై ఇండియన్స్(చెన్నై)-రాత్రి 7.30 గంటలకుమార్చి 29: గుజరాత్ టైటాన్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్(అహ్మదాబాద్)-రాత్రి 7.30 గంటలకుమార్చి 31: ముంబై ఇండియన్స్ వర్సెస్ కోల్‌కతా నైట్ రైడర్స్ (ముంబై)- రాత్రి 7.30 గంటలకు చిఖఒ 2025: సదర్లాండ్ తీన్మార్.. కుప్పకూలిన ముంబై ఇండియన్స్!”చిఖఒ 2025: సదర్లాండ్ తీన్మార్.. కుప్పకూలిన ముంబై ఇండియన్స్!”
ఏప్రిల్ 4: లక్నో సూపర్ జైంట్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ (లక్నో)-రాత్రి 7.30 గంటలకుఏప్రిల్ 7: ముంబై ఇండియన్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ముంబై) -రాత్రి 7.30 గంటలకుఏప్రిల్ 13: ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ (ఢిల్లీ)-రాత్రి 7.30 గంటలకులక్ అంటే నీదే కాక.. అన్‌సోల్డ్‌గా నిలిచి కెప్టెన్ అయ్యావ్!”లక్ అంటే నీదే కాక.. అన్‌సోల్డ్‌గా నిలిచి కెప్టెన్ అయ్యావ్!”ఏప్రిల్ 17: ముంబై ఇండియన్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్(ముంబై)-రాత్రి 7.30 గంటలకుఏప్రిల్ 20: ముంబై ఇండియన్స్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ (ముంబై)-రాత్రి 7.30 గంటలకు
ఏప్రిల్ 23: సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ముంబై ఇండియన్స్ (హైదరాబాద్)-రాత్రి 7.30 గంటలకుఏప్రిల్ 27: ముంబై ఇండియన్స్ వర్సెస్ లక్నో సూపర్ జైంట్స్ (ముంబై)-మధ్యాహ్నం 3:30 గంటలకుమే 1: రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ (జైపూర్)- రాత్రి 7.30 గంటలకు
మే 6: ముంబై ఇండియన్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ (ముంబై)- మధ్యాహ్నం 3:30 గంటలకుమే 11: పంజాబ్ కింగ్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ (ముల్లన్పూర్)- మధ్యాహ్నం 3:30 గంటలకుమే 15: ముంబై ఇండియన్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ (ముంబై)-రాత్రి 7.30 గంటలకుముంబై ఇండియన్స్ జట్టు:జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మ, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్‌నమన్ ధీర్, రాబిన్ మింజ్, కరణ్ శర్మ, రయన్ రికెల్టన్, దీపక్ చహర్, ముజీబ్ ఉర్ రహ్మాన్(రిప్లేస్‌మెంట్), విల్ జాక్స్, అశ్వనీ కుమార్‌మిచెల్ సాంట్నర్, రీస్ టోప్లే, కృష్ణన్ శ్రీజిత్, రాజ్ అంగద్ బవా, సత్యనారాయణ రాజు, బేవన్ జాకబ్స్, అర్జున్ టెండూల్కర్, లిజాద్ విలియమ్స్, విగ్నేష్ పుతూర్.



## మార్చి 22 నుంచి ఐపీఎల్

ముంబై, ఫిబ్రవరి 17, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. 2 నెలలకుపైగా జరిగే ఈ మెగాటోర్నీ షెడ్యూల్ ను బీసీసీఐ అధికారికంగా రిలీజ్ చేసింది. మార్చి 22 నుంచి మే 25 వరకు ఈ టోర్నీ మ్యాచ్ లు జరుగుతాయి. ఆరంభ మ్యాచ్ డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరుగుతుంది. ఈసారి హైదరాబాద్ లో ఒక క్వాలిఫయర్, ఎలిమేనటర్ మ్యాచ్ జరుగుతుంది. గతేడాది జరిగిన మెగా వేలంలో కనకవర్షం కురిపించి, తమకు నచ్చిన ఆటగాళ్లను జట్టులోకి తీసుకున్నాయి ఫ్రాంచైజీలు. దీంతో ఈ సారి ఎలాగైనా టైటిల్ కొట్టాలని ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే చెన్నై, గుజరాత్ లాంటి జట్లు ట్రైనింగ్ సెషన్లు కండక్ట్ చేశాయి. మరికొన్ని అదే దారిలో ఉన్నాయి. ఐపీఎల్ సిస్టర్ లీగ్ డబ్ల్యూపీఎల్ స్టార్టైనా క్రమంలో అభిమానులు అంతా టీ20 మూడ్ లోకి వెళ్లిపోయారు. తమ అభిమాన ప్లేయర్లను ఎప్పుడెప్పుడు మైదానంలో చూస్తామా..? అని ఆరాట పడుతున్నారు.తాజాగా షెడ్యూల్ కూడా విడుదల అవడంతో అభిమానులు ఫుల్ యాక్టివ్ మోడ్ లోకి వచ్చారు. తమ టీమ్ కు సంబంధించిన డేట్లను మెమరైజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ఐపీఎల్ టైటిల్ ను ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఐదేసి సార్లు నెగ్గి టోర్నీలో అత్యంత విజయవంతమైన జట్లుగా నిలిచాయి.



ఈడెన్ గార్డెన్స్ లో ఫైనల్..

లీగ్ షెడ్యూల్ తో పాటు నాకౌట్ మ్యాచ్ లను కూడా ఈసారి ప్రకటించారు. మే 20న క్వాలిఫయర్ -1, 21న ఎలిమినేటర్ మ్యాచ్ లు హైదరాబాద్ లో జరుగుతాయి. మే 23న క్వాలిఫయర్-2, మే-25న ఫైనల్ మ్యాచ్ లు ఈడెన్ గార్డెన్స్ జరుగుతాయి. ఇక సన్ రైజర్స్ హైదరాబద్ జట్టు విషయానికొస్తే తొలి మ్యాచ్ ను మార్చి 23న రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ఆడనుంది. సొంతగడ్డపై ఏడు, వేరే జట్ల వేదికలపై ఏడు మ్యాచ్ లను ఆడుతుంది. సొంతగడ్డపై రాజస్థాన్ తో పాటు లక్నో సూపర్ జెయింట్స్ (మార్చి 27న), గుజరాత్ టైటాన్స్ (ఏప్రిల్ 6), పంజాబ్ కింగ్స్ (ఏప్రిల్ 12), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 23), ఢిల్లీ క్యాపిటల్స్ (మే 5), కోల్ కతా నైట్ రైడర్స్ (మే 10న)తో ఆడుతుంది.

పరాయి గడ్డపై..

ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ వేరే జట్లతో అవే మ్యాచ్ లను ఆడుతుంది. ఢిల్లీ క్యాపిటల్స్ (మార్చి 30న), కోల్కతా నైట్ రైడర్స్ (ఏప్రిల్ 3), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 17), చెన్నై సూపర్ కింగ్స్ (ఏప్రిల్ 25), గుజరాత్ టైటాన్స్ (మే 2), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (మే 13న), లక్నో సూపర్ జెయింట్స్ తో (మే 18న) ఆఖరి లీగ్ మ్యాచ్ ను ఆడనుంది. ఇక ఈసారి లక్నో, గుజరాత్, ముంబై, ఢిల్లీ, కోల్ కతా జట్లతో రెండేసి మ్యాచ్ లను ఆడనుంది. రాజస్థాన్, చెన్నై, పంజాబ్, బెంగళూరుతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. ఇక గతేడాది సీజన్ లో అద్భుత ఆటతీరుతో ఫైనల్ కి చేరిన సన్ రైజర్స్ రన్నరప్ గా నిలిచింది. ఈసారి మాత్రం చాంపియన్ గా నిలవాలని అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లోనూ మరింత పటిష్ట పరుచుకుంది.

## బీసీసీఐ రూల్స్.. డైట్ ఫుడ్ కోసం విరాట్ కోహ్లీ తిప్పలు

ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమ్ ఇండియా ఆటగాళ్లు దుబాయ్ చేరుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అక్కడ ప్రాక్టీస్‌ను కూడా మొదలు పెట్టారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతోపాటు ఆటగాళ్లంతా నెట్స్‌లో చమటోడుస్తున్నారు. ఈ టూర్‌లో ఆటగాళ్లకు బీసీసీఐ పది షరతులు పెట్టిన విషయం తెలిసిందే. బీసీసీఐ (రూల్స్‌తో స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది.రూల్స్ ప్రకారం ఈ టూర్‌లో క్రికెటర్ల ఫ్యామిలీ, అధిక లగేజ్, వ్యక్తిగత సిబ్బందిని అనుమతించలేదు. దీంతో విరాట్ కోహ్లీ తన వ్యక్తిగత చెఫ్ ను తీసుకెళ్లలేని పరిస్థితి. డైట్ విషయంలో కఠినంగా ఉండే కోహ్లీకి ఇది పెద్ద సమస్యగా మారింది. దీంతో అతను తన డైట్ ఫుడ్ (ఆతివబి టనీనీట)ను బయట నుంచి ఆర్డర్ పెట్టుకున్నాడు. ప్రత్యేకంగా చెఫ్ లేకపోవడంతో లోకల్ టీమ్ మేనేజర్‌కు చెప్పి తనకు కావాల్సిన వాటిని తెప్పించుకున్నాడు. కోహ్లీ అభ్యర్థన మేరకు ఫేమస్ ఫుడ్ పాయింట్ నుంచి ఫుడ్ ప్యాకెట్లను తెప్పించి కోహ్లీకి అందించినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఆ ఫుడ్‌ను కోహ్లీ అక్కడే తినేసి.. మరొక ప్యాకెట్‌ను జర్నీలో తినేందుకు తీసుకెళ్లాడు.కాగా, కొద్దిరోజుల క్రితం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత జట్టులో ఉన్న ఓ కీలక ఆటగాడు బీసీసీఐ నిబంధనలను తుంగలో తొక్కి భారీ లగేజీని స్వదేశానికి తీసుకొచ్చినట్టు తెలిసిందే. కొత్త నిబంధనల ప్రకారం విదేశీ పర్యటనకు వెళ్లే ఒక ఆటగాడు.. 150 కిలోల వరకు (ఆ తర్వాత బీసీసీఐ చెల్లించదు) మాత్రమే లగేజీని తెచ్చుకునే అవకాశముంది. కానీ సదరు క్రికెటర్ మాత్రం ఏకంగా 27 బ్యాగుల్లో 250 కిలోల లగేజీని తెచ్చినట్టు ప్రముఖ హిందీ పత్రిక ఓ కథనంలో పేర్కొంది. బ్యాగుల్లో 17 బ్యాట్లు, ఆ ఆటగాడి కుటుంబం, వ్యక్తిగత సిబ్బంది కోసం కొనుగోలు చేసిన విలువైన వస్తువులున్నట్టు తెలుస్తోంది. బోర్డుతో తనకున్న పరిచయాలతో అతడు లగేజీ బిల్ మొత్తం బీసీసీఐ ఖాతాలోనే వేసినట్టు సమాచారం. అయితే ఆ క్రికెటర్ ఎవరు? అనేది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్‌గా మారింది. దీంతో ఈ టూర్‌లో క్రికెటర్లకు బీసీసీఐ కఠిన బంధనలు పెట్టినట్లు తెలిసింది.



## మ్యాగీ తినేవాళ్లని స్టార్ క్రికెటర్లుగా మార్చాం: నీతా అంబానీ

టీమిండియా స్టార్ క్రికెటర్లు జస్‌ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మలతో పాటు చాలా మంది కుర్రాళ్ల ప్రతిభను ముంబై ఇండియన్సే వెలికి తీసిందని ఆ జట్టు యజమాని, రిలయన్స్ ఫౌండేషన్ ఛైరపర్సన్ నీతా అంబానీ వెల్లడించారు. హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రాల ప్రతిభను ఎలా గుర్తించామనే విషయాన్ని ఓ కార్యక్రమంలో పాల్గొన్న నీతా అంబానీ వెల్లడించారు.’ఐపీఎల్‌లో ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలకు ఫిక్స్‌డ్ బడ్జెట్ ఉంటుంది. ప్రతీ జట్టు ఆ మొత్తంలోనే ఆటగాళ్లను తీసుకోవాలి. దాంతో ప్రతిభ కలిగిన ఆటగాళ్లను తీసుకునేందుకు చాలా మార్గాలను అన్వేషించాం. ప్రతీ రంజీ మ్యాచ్‌కు వెళ్లాం. దేశవాళీ క్రికెట్ ద్వారా నాణ్యమైన ఆటగాళ్లను గుర్తించడం సులువవుతుందని మా టీమ్ భావించింది. ఇలా ఓ రోజు మా టీమ్ ఇద్దరూ కుర్రాళ్లను ఎంపిక చేసి ముంబై క్యాంప్‌కు తీసుకొచ్చింది.అప్పటికి వారిద్దరూ చాలా బక్కపలచగా ఉన్నారు. వారితో నేను ప్రత్యేకంగా మాట్లాడాను. గత మూడేళ్లగా మ్యాగీ, న్యూడుల్స్ మాత్రమే తిన్నామని చెప్పారు. ఎందుకని అడిగితే డబ్బులు లేవని బదులిచ్చారు. అలాంటి పరిస్థితుల్లోనూ వారు పట్టుదలతో మాట్లాడారు. వారి ఉత్సాహం, ఆట పట్ల ఉన్న అభిరుచిని గమనించా. ఆ ఇద్దరు ఎవరో కాదు ప్రస్తుత ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. అతని సోదరుడు కృనాల్ పాండ్యా. ఇది 2015లో జరిగింది.పాండ్యాను తొలి సారి రూ. 10 లక్షల కనీస ధరకు వేలంలో తీసుకున్నాం. ఇప్పుడు అతను మా కెప్టెన్. ఆ మరుసటి ఏడాది మా టాలెంట్ స్కౌట్ టీమ్ మరో ఆటగాడిని తీసుకొచ్చింది. అతని బౌలింగ్‌ను చూసి ఎంపిక చేసామని చెప్పారు. బాడీ లాంగ్వేజ్ చాలా విభిన్నంగా ఉంది. అతని బౌలింగ్‌ను మేం చూశాం. అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతను ఎవరో కాదు జస్‌ప్రీత్ బుమ్రా. అతని గురించి నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.గతేడాది మేం తిలక్ వర్మను జట్టులోకి తీసుకున్నాం. అతను ఇప్పుడు టీమిండియా కీలకమైన ప్లేయర్‌గా మారాడు. ముంబై ఇండియన్స్.. టీమిండియాకు ఓ నర్సరీలాంటిది. అద్భుతమైన ఆటగాళ్లను ఎప్పటికీ అందిస్తూ ఉంటుంది.’అని నీతా అంబానీ వెల్లడించారు.

కందనవోలు



## జుట్టు రాలడానికి అసలు కారణం ఇదే? వారంలో ఎన్ని సార్లు తలస్నానం చేయాలో తెలుసా?



తలస్నానం మన శరీర శుభ్రతకు, ఆరోగ్యానికి ముఖ్యమైది. ఇది జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. అయితే, వారానికి ఎన్ని సార్లు తలస్నానం చేయాలి? రోజూ చేయాలా? లేక తక్కువగా చేయాలా? అనే సందేహం చాలా మందిలో ఉంది. అయితే వ్యక్తిగత జీవనశైలి, వ్యక్తిగత జుట్టు రకం, తల చర్మ పరిస్థితి, ఆరోగ్య పరిస్థితి, వాతావరణం, జుట్టు రకాన్ని బట్టి మారవచ్చు. కొంత మందికి రోజూ తలస్నానం చేయడం అవసరం అయితే, మరికొందరికి వారానికి 2-3 సార్లు సరిపోతుంది తలస్నానం ఎంతవరకు అవసరం? జుట్టు ఆరోగ్యంగా, మెరిసేలా, ఒత్తుగా పెరగాలంటే సరైన షాంపూ ఫ్రీక్వెన్సీ పాటించడం అవసరం. ఎక్కువసార్లు తలస్నానం చేయడం వల్ల తలకు అవసరమైన సహజ తేమ పోయి, జుట్టు పొడిబారే అవకాశం ఉంది. తక్కువసార్లు చేస్తే చెమట, పొడిబారడం, వేళ్ళ మధ్య ధూళి చేరడం వల్ల జుట్టు నష్టాన్ని ఎదుర్కోవాల్సి రావచ్చు. జుట్టు రకాన్ని బట్టి తలస్నానం ఆయిల్ స్కాల్ప్ ఎక్కువ ఉన్నవారు వారానికి 3-4 సార్లు తలస్నానం చేయాలి.ఎక్కువ తైలం ఉత్పత్తి అయ్యే తల చర్మం ఉన్నవారు రోజువారీగా చేయడం మంచిది. తక్కువ కెమికల్స్ ఉన్న జెంటిల్ షాంపూ ఉపయోగించడం మంచిది. పొడిబారిన జుట్టు వారానికి 1-2 సార్లు మాత్రమే తలస్నానం చేయాలి. ఎక్కువసార్లు చేస్తే తల చర్మం తేమ కోల్పోయి, జుట్టు నరుసులు సులభంగా విరిగిపోవచ్చు. తేమను కాపాడే హెర్బల్ లేదా నేచురల్ షాంపూలు వాడాలి. మిశ్రమ జుట్టు ఇలాంటి వారు వారానికి 2-3 సార్లు తలస్నానం చేయడం సరిపోతుంది. తల చర్మం చిట్లకుండా ఉండటానికి కండిషనర్ వాడటం మంచిది. క్లోరీన్ లేదా ధూళి ఎక్కువగా ఉన్నవారు స్విమ్మింగ్ చేసే వ్యక్తులు తర్వాత వెంటనే తలస్నానం చేయాలి. ధూళి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పనిచేసే వారు వారానికి 3-4 సార్లు తలస్నానం చేయడం మంచిది. వాతావరణాన్ని బట్టి తలస్నానం చేయాలి. ముఖ్యంగా వేసవి కాలంలో చెమట ఎక్కువగా వదులుతుండటంతో వారానికి 3-4 సార్లు చేయడం మంచిది. చలికాలంలో జుట్టు పొడిబారకుండా ఉండేందుకు వారానికి 1-2 సార్లు మాత్రమే చేయడం ఉత్తమం. తలస్నానంపై అపోహలు రోజూ తలస్నానం చేయడం తప్పు కాదు కానీ, హార్ష్ షాంపూలను వాడితే తల చర్మం పొడిగా మారుతుంది. అంతే కాదు ఎక్కువ నీళ్లతో తలస్నానం చేయడం వల్ల జుట్టు ఎక్కువగా రాలిపోతుందనుకోవడం అపోహ మాత్రమే. సరైన షాంపూ, కండిషనర్ ఉపయోగించుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఎక్కువగా చెమట పడే వారికి తలస్నానం తప్పనిసరి. కంట్రోల్ చేసే సూపర్ ఫుడ్ ఇదే.. ఇక టాబ్లెట్స్ పక్కన పెట్టేయండి!" తలస్నానం చేయడం ఎలా? తలస్నానం చేసేముందు కనీసం 30 నిమిషాల ముందు తైలాభ్యంగం చేయడం మంచిది. వేడి నీటితో తలస్నానం చేయకూడదు, గోరువెచ్చని నీరు ఉపయోగించాలి. కడిగిన తర్వాత మృదువైన టవల్‌తో తడిమి, జుట్టును తక్కువ వేడి గాలితో ఆరనివ్వాలి. హెయిర్ డ్రైయర్ ఎక్కువగా ఉపయోగించడం వల్ల జుట్టు బలహీనపడవచ్చు. తలస్నానం చేసిన తర్వాత సున్నితమైన హెర్బల్ హెయిర్ ఆయిల్ అప్లై చేయడం మంచిది. జుట్టు రకం, వాతావరణం, జీవనశైలి ఆధారంగా తలస్నానం ఫ్రీక్వెన్సీ మారుతుంది. అయితే జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే షాంపూ ఎంపిక, తేలికపాటి ఆయిల్ మసాజ్, తగినంత నీరు తాగడం, సమతుల్య ఆహారం తీసుకోవడం అవసరం. మందులు కలిగిన షాంపూలకు బదులుగా సహజమైన హెర్బల్ ఉత్పత్తులు ఉపయోగించడం ఉత్తమం. మీ తల చర్మానికి తగ్గట్టు షాంపూ ఎంపిక చేసుకుని, తగిన సమయంలో తలస్నానం చేయడం ఆరోగ్యకరం!

## బీపీని కంట్రోల్ చేసే సూపర్ ఫుడ్ ఇదే.. ఇక టాబ్లెట్స్ పక్కన పెట్టేయండి!

, లేదా ఫాక్స్ నట్స్ అనేది లోటస్ సీడ్స్ నుంచి తయారయ్యే పోషకాహారంతో నిండిన చిరుతిండిగా పరిగణించబడుతుంది. ఇది భారతీయ ఆహారపద్ధతిలో ప్రత్యేకమైన స్థానం సంపాదించింది. ముఖ్యంగా ఆయుర్వేదం మరియు యోగిక్ డైట్ లో మఖానా ఒక సూపర్ ఫుడ్‌గా ప్రాచుర్యం పొందింది. ఈ ఆకారం తక్కువ క్యాలరీలు, అధిక ప్రోటీన్, మంచి ఫైబర్, మరియు యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంది. మఖానా తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి, వాటిలో రక్తపోటును నియంత్రించడం కూడా ఒకటి. అధిక రక్తపోటుతో బాధపడుతున్నవారికి ఇది మంచి సహాయకారక ఆహారంగా సూచించబడుతుంది. రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది: మఖానాలో పోటాషియం అధికంగా, సోడియం తక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటును తగ్గించడానికి, పొటాషియం కీలక పాత్ర పోషిస్తుంది. ఇది రక్తనాళాలను విస్తరింపజేసి, బ్లడ్ ప్రెజర్ నియంత్రణ లో సహాయపడుతుంది. అధిక సోడియం కలిగిన ఆహారాలను తగ్గించి, పొటాషియం అధికంగా ఉన్న మఖానా వంటి ఆహారాలను తీసుకుంటే హైపర్‌టెన్షన్ నియంత్రణలో ఉంటుంది. మఖానా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు ఢ ఫ్లేవనాయిడ్లు ఉండటంతో గుండెకు మేలుచేస్తుంది. అధిక రక్తపోటు గుండె సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం, కాబట్టి మఖానా తినడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. డయాబెటీస్ నియంత్రణ: మఖానాలో లో గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహంతో బాధపడుతున్నవారు దీన్ని స్వల్ప మోతాదులో తీసుకుంటే ఇన్సులిన్ రెసిస్టెన్స్ తగ్గుతుంది. తక్కువ క్యాలరీలు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల మఖానా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది పొట్ట నిండిన భావన కలిగించడంతో జంక్ ఫుడ్ తినే అలవాటు తగ్గుతుంది. మెటబాలిజాన్ని మెరుగుపరచడం వల్ల కొవ్వును త్వరగా కరుగించడానికి సహాయపడుతుంది. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: మఖానాలో అధికంగా యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో టాక్సిన్లు బయటికి వెళ్లి మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తపోటును తగ్గించడం మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. హార్మోన్ల సమతుల్యత ఢ ఫెర్టిలిటీ మెరుగుదల మఖానాలో ఫైటోన్యూట్రియంట్లు ఉండటంతో హార్మోన్ల సమతుల్యతకు సహాయపడుతుంది. పురుషుల ఢ స్త్రీల ఫెర్టిలిటీ మెరుగుపరిచే గుణాలు మఖానాలో ఉన్నాయి. ఇది ఖఆూ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. తగ్గిస్తుంది: మఖానాలో మెగ్నీషియం, కాల్షియం, మరియు ప్రోటీన్ ఎక్కువగా ఉండటంతో నరాల ఆరోగ్యాన్ని మెరుగుపరచి, మెదడు పనితీరును బలపరుస్తుంది. ఒత్తిడి, ఆందోళన , మూడ్ స్వింగ్స్ తగ్గించడానికి మఖానా మంచిది. అయితే రోజుకు 30-50 గ్రాముల మఖానా తీసుకోవడం ఉత్తమం. రోస్టెడ్ మఖానా తినవచ్చు.దీనిలో బాదం, నేరేడు, మరియు తేనెతో కలిపి తీసుకోవచ్చు. సూప్స్, కర్రీలు, కీచడిలో ఉపయోగించవచ్చు. మఖానా పౌడర్ పాలలో కలిపి తీసుకోవచ్చు.



## కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!


సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు. అన్ని ఇంద్రియాలలోకి కళ్ళు చాలా ముఖ్యమైనవి. మనకు చూపు సరిగా ఉంటేనే ఏ పనైనా చేయగలుగుతాం. అటువంటి కళ్ళ విషయంలో ఎప్పుడూ నిర్లక్ష్యంగా ఉండడం మంచిది కాదు. కళ్ళ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఒక్కోసారి చూపుకే ప్రమాదం వస్తుంది. చాలామందికి ఒక్కోసారి చూపు మసక మసకగా కనిపిస్తూ ఉంటుంది. అందుకు ఎన్నో కారణాలు ఉంటాయి. కళ్ళు మసకబారటం వెనుక కారణాలు చూపు మసక సమస్య ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. అసలు ఎందుకు కళ్ళు మసకబారతాయి అంటే.. అనేక కారణాలతో కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. కళ్ళల్లో శుక్లాలు ఉన్నా, గ్లోకోమా వంటి సమస్యలతో బాధపడుతున్న, మయోపియా, హైపర్ మెట్రోపియా వంటి కంటి సమస్యల వల్ల కళ్ళు మసకబారుతాయి. అంతేకాదు డయాబెటిస్ బాధితులకు కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. డయాబెటిస్ కంటిలోని రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల కూడా చూపు మసకబారుతుంది. మందులు, ఈ లోపాలతోనూ కళ్ళు మసకబారే సమస్య అంతేకాదు అధిక రక్తపోటు కంటినరాలను దెబ్బతీస్తుంది. దీని వల్ల కూడా చూపు మసకబారుతుంది. ఇక మనం ఉపయోగించే కొన్ని రకాల మందులు కళ్ళు మసకగా కనిపించేలా చేస్తాయి. ఈ సమయంలో వెంటనే డాక్టర్ ను సంప్రదిస్తే మంచిది. అంతేకాదు విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఈ వంటి కొన్ని విటమిన్ల లోపం వల్ల కూడా కళ్ళు మసక బారుతాయి. కంటి చూపు తగ్గటం వెనుక ఈ సమస్యలు కొంతమంది శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి. అందుకే నీళ్లు ఎక్కువగా తాగాలి. కళ్ళ చూపు మందగించటం వెనుక ఇంకా ఎన్నో కారణాలు ఉంటాయి. చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతూ ఉంటారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి.



## రోటి పచ్చళ్ళలో ఫుల్ పోషకాలు.. రోటి పచ్చళ్ళతో ఆరోగ్య ప్రయోజనాలివే!



చాలామంది పచ్చళ్ళు తినడాన్ని ఇష్టపడతారు. ప్రతిరోజు భోజనంలో పచ్చడి లేనిదే వాళ్లకి భోజనం పూర్తికాదు. బయట హోటల్లో భోంచేసినా కూడా కచ్చితంగా పచ్చళ్ళ కోసం వెతుక్కుంటూ ఉంటారు. అయితే పచ్చళ్ళు తినడం మంచిదేనా? ఎటువంటి పచ్చళ్ళు తినాలి? పచ్చళ్ళు తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమైనా ఉన్నాయా? అనేవి ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసుకోవాలి. రోటి పచ్చళ్ళతో ఆరోగ్యం మన భారతీయ వంటలలో పచ్చళ్లకు ప్రత్యేక స్థానం ఉంది. పచ్చళ్ల ద్వారా మన శరీరానికి కావలసిన పోషకాలు అందుతాయి. అందుకే వారంలో కనీసం మూడు సార్లు ఏదో ఒక పచ్చడిని ఆహారంలో భాగంగా చేసుకోవాలని చెబుతారు. అయితే నిలువ పచ్చళ్ల కంటే రోటి పచ్చళ్ళతో ఆరోగ్యం బాగుంటుందని రోటి పచ్చళ్ళు మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇస్తాయని చెబుతున్నారు పోషకాహార నిపుణులు రోటి పచ్చళ్ళు ఇలా చేసి తింటేనే బాగుంటుంది అయితే రోటి పచ్చళ్లను చేసుకునే వారు మిక్సీలు, వెట్ గ్రైండర్లలో కాకుండా రోట్లోనే దంచుకుని చేసుకుంటే బాగుంటుంది. రోట్లో దంచి చేసిన పచ్చళ్ళ లో ఆయా కూరగాయలకు సంబంధించిన పోషకాలన్నీ నిక్షిప్తమై ఉంటాయి. రోట్లో చేసిన పచ్చడిని తినడం వల్ల ఆ పదార్థాలలో ఉన్న సుగుణాలన్నీ మన శరీరానికి అందుతాయి. రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. రోటి పచ్చళ్ళు తింటే ఈ ప్రయోజనాలు ఇక రోటి పచ్చళ్లను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే రోటి పచ్చళ్ళు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగు పరుస్తాయి.తద్వారా శరీరంలోని కణాలు రక్తంలోని గ్లూకోస్ ను మరింత సమర్థంగా ఉపయోగించుకుంటాయి. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు విపరీతమైన అలసటకు గురవుతారు. అటువంటివారు రోటి పచ్చళ్ళు తినడం వల్ల ఆ అలసట దూరమవుతుంది. రోటి పచ్చళ్ళతో ఆరోగ్యం అజీర్తి వంటి సమస్యలతో బాధపడేవారికి రోటి పచ్చళ్ళు మంచి ప్రత్యామ్నాయంగా కనిపిస్తాయి. ఇవి జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. రోటి పచ్చళ్లను తినడం వల్ల మన శరీరంలో విటమిన్ డి, విటమిన్ బి 12 వంటి లోపాలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యానికి రోటి పచ్చళ్ళు ఎంతగానో ఉపయోగపడతాయి. కొలెస్ట్రాల్ తో బాధపడేవారు రోటి పచ్చళ్ళతో చెడు కొలెస్ట్రాల్ బారి నుండి కాపాడుకోవచ్చు .' రోటి పచ్చళ్ళలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలం రోటి పచ్చళ్ళ కోసం ఉపయోగించే ఆకుకూరలు, కూరగాయలు, వెల్లుల్లి, అల్లం వంటి వాటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడం వల్ల ఇవి మన శరీరానికి కావలసిన మంచి కొవ్వును ఇచ్చి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. అయితే రోటి పచ్చళ్లను తినేవారు అందులో కాస్త ఉప్పుకారాలు తక్కువ వేసుకుని తింటే మంచిది. ఇక ప్రెగ్నెన్సీ కోసం ప్లాన్ చేసుకునేవారు సంతానలేమి సమస్యలతో బాధపడే వారు కూడా రోటి పచ్చళ్లను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.




# గోల్డెన్ ఛాన్స్ అందుకున్న శర్వరి



నజీరుద్దీన్ షా, వేదంగ్ రైనా, దిల్జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రల్లో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో మరో మాస్టర్‌పీస్‌ను అందించాలని డైరెక్టర్ ఇంతియాజ్ అలీ ప్లాన్ చేస్తున్నాడు. సినిమాను ఈ వేసవిలో సెట్స్ పైకి తీసుకెళ్లి షూటింగ్ మొదలుపెట్టి నెక్స్ట్ ఇయర్ వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేయాలని చూస్తున్నారట. . ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు శర్వరి అయితే సరిగ్గా సెట్ అవుతుందని ఆమెను ఎంపిక చేశారట చిత్ర మేకర్స్. ఇంతియాజ్ రాసుకున్న పాత్రకు శర్వరి అయితేనే సరిగ్గా సరిపోతుందని అందరూ భావిస్తున్నారట. శర్వరి గురించి ఆడియన్స్ కు ప్రత్యేక పరిచయం చేయనక్కర్లేదు. ంశర్వరి గత కొన్నేళ్లుగా బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించింది. ఆమె నటించిన సినిమాల్లో వేదా, బంటీ ఔర్ బబ్లీ2 మరియు ముంజ్యా సినిమాలు బాగా గుర్తింపు తెచ్చుకున్నాయి. శర్వరి నటించిన అన్ని సినిమాల్లో ముంజ్యా సినిమా మాత్రమే బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ ను వసూలు చేయడంతో పాటూ విమర్శకుల ప్రశంసలను కూడా అందుకుంది. అయినప్పటికీ శర్వరి నుంచి ఇప్పటివరకు అద్భుతమైన నటన ఇప్పటివరకు ఏ సినిమాలోనూ చూడలేదు. అయితే ఇంతియాజ్ అలీ ఎప్పుడూ తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలపైనే ఎక్కువ దృష్టి పెడతాడు. ఆయన గత సినిమాలు తమాషా, హైవే, జబ్ వి మెట్, లవ్ ఆజ్ కల్ లో హీరోయిన్ పాత్ర బాగా హైలైట్ అయిన విషయం తెలిసిందే. అలాంటి డైరెక్టర్ తో కలిసి పని చేయాల్సి రావడం నిజంగా శర్వరికి చాలా మంచి అవకాశం. అమ్మడు తన నటనను మొత్తం ఈ సినిమాలో చూపించే అవకాశం వచ్చిందంటే గోల్డెన్ ఛాన్స్ అనే చెప్పాలి. మరి ఇంతియాజ్ అలీ చేస్తున్న ఈ హార్ట్ టచింగ్ లవ్ స్టోరీని ఆడియన్స్ ఎంత మేరకు మెచ్చుకుంటారో చూడాలి.



# 'ఫౌజీ'లో ప్రభాస్ లుక్... కొంచెం ఇష్టం, కొంచెం కష్టం!



ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' సినిమాలో నటిస్తున్నాడు. ఈ సమ్మర్‌లోనే సినిమాను విడుదల చేయాలని దర్శకుడు మారుతి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఈ సినిమా వార్తల్లో ఉంది. ఎట్టకేలకు షూటింగ్ ముగింపు దశకు చేరిందని సమాచారం అందుతోంది. మరోవైపు ప్రభాస్ 'ఫౌజీ' సినిమాలో నటిస్తున్నాడు. సీతారామం చిత్ర దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఫౌజీ నుంచి అధికారికంగా ఫస్ట్ లుక్ రాలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో అనుపమ్ ఖేర్ నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటన చేసిన సమయంలో ప్రభాస్ లుక్ రివీల్ అయ్యింది.అనుపమ్ ఖేర్‌తో కలిసి దర్శకుడు హను రాఘవపూడి, హీరో ప్రభాస్‌లు కెమెరాకు ఫోజ్ ఇచ్చి ఆ ఫోటోను షేర్ చేశారు. ఫౌజీ సినిమాలో అనుపమ్ ఖేర్ ఎంట్రీతో అంచనాలు మరింతగా పెరగడం ఖాయం. బాలీవుడ్‌లోనూ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అవుతుందనే నమ్మకం వ్యక్తం అవుతుంది. ఇలాంటి సమయంలో ప్రభాస్ లుక్ గురించి భిన్న స్పందన వస్తోంది. కొందరు ప్రభాస్‌ను మునుపటి అవతారంలో చూస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ మధ్య కాలంలో ప్రభాస్ ను ఇంత క్లాస్ లుక్‌లో చూడలేదని, కచ్చితంగా ఫౌజీలో ఆయన నటన, లుక్ హైలైట్‌గా నిలుస్తాయనే నమ్మకంను వ్యక్తం చేస్తున్నార మరికొందరు మాత్రం ప్రభాస్ లుక్ విషయంలో పెదవి విరుస్తున్నారు. ఫోటోలో ప్రభాస్ కాస్త బరువు పెరిగినట్లు కనిపిస్తున్నారు. ఆయన కల్కి సినిమాలో కాస్త సన్నగా కనిపించాడు. అలాగే రాజాసాబ్‌లోనూ సన్నగా కనిపించబోతున్నాడు. కానీ ఫౌజీలో మాత్రం ఇలా లావుగా ఎందుకు కనిపించబోతున్నాడు అంటూ ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు. ఆర్మీ ఆఫీసర్ గా ప్రభాస్‌ను దర్శకుడు హను రాఘవపూడి చూపించబోతున్న విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాలో ప్రభాస్ లుక్ విషయంలో మరింత స్పష్టత ఇవ్వాలని, త్వరలోనే అధికారికంగా ఫస్ట్ లుక్‌ను విడుదల చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫౌజీ' సినిమాలో ప్రభాస్‌కి జోడీగా సోషల్ మీడియా సెలబ్రెటీ ఇమాన్వీ నటిస్తోంది. ఆమెకు ఇదే మొదటి సినిమా అనే విషయం తెల్సిందే. ప్రభాస్‌కి జోడీగా ఇమాన్వీ నటించబోతున్న నేపథ్యంలో అంచనాలు మరింతగా పెరిగాయి. సినిమా పూజా కార్యక్రమాల్లో ఇమాన్వీ, ప్రభాస్‌ను జోడీగా చూశాం. ఆ సమయంలోనే ఇద్దరి జోడీకి మంచి క్రేజ్ దక్కింది. ప్రభాస్ ఈ రెండు సినిమాలు మాత్రమే కాకుండా ఈ ఏడాది చివరి వరకు 'స్పిరిట్' సినిమాను మొదలు పెట్టబోతున్నాడు. మరో వైపు సలార్, కల్కి సీక్వెల్ సినిమాల షూటింగ్‌లు ప్రారంభం కావాల్సి ఉన్నాయి.

# సలార్ 2 మరింత లేట్..!


రెబల్ స్టార్ ప్రభాస్ వరుస సినిమాలైతే కమిట్ అవుతున్నాడు కానీ వాటికి సంబంధించిన షూటింగ్స్ మాత్రం లేట్ అవుతూ వస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమా ఇప్పటికే సెట్స్ మీదకు వెళ్లి రెండేళ్లు అవుతుంది. ఆ సినిమా అసలైతే ఏప్రిల్ లో రిలీజ్ అనుకున్నా ఇప్పుడు ఆ డేట్ కష్టమే అని తెలుస్తుంది. ఇక మరోపక్క హను రాఘవపూడితో ఫౌజీ సినిమా కూడా సెట్స్ మీద ఉంది. రాజా సాబ్ చివరి దశకు చేరుకోగా ఫౌజీ సినిమాను కూడా శరవేగంగా షూట్ చేస్తున్నాడు ప్రభాస్. ఇక నెక్స్ట్ ప్రభాస్ సందీప్ వంగ డైరెక్షన్ లో చేయబోతున్న స్పిరిట్ సినిమాను కూడా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లబోతుందని తెలుస్తుంది. దీనితో పాటు కల్కి 2 కూడా చేయాల్సి ఉంది. ఐతే స్పిరిట్ సినిమా ఈ ఇయర్ ఎండింగ్ లో మొదలై నెక్స్ట్ ఇయర్ ఎండింగ్ వరకు షూట్ జరుగుతుంది. మధ్యలో కల్కి 2 ని మొదలు పెట్టి దాన్ని పూర్తి చేస్తాడని తెలుస్తుంది. ఐతే ప్రభాస్ సినిమాల లిస్ట్ లో ఇంకా సలార్ 2 కూడా ఉంది. సలార్ 2 సినిమా ను ప్రశాంత్ నీల్ సలార్ 1 కన్నా భారీగా తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నాడు.ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమాకు రెడీ అవుతున్నాడు. తారక్ డేట్స్ ఇవ్వడమే ఆలస్యం సినిమాను మొదలు పెట్టబోతున్నాడు. ఐతే ఈ సినిమా ఎలా లేదన్నా కూడా రెండేళ్లు పట్టే ఛాన్స్ ఉంది. సో సలార్ 2 కన్నా ముందు ఎన్టీఆర్ సినిమా చేస్తాడు. ఐతే తారక్ సినిమా కూడా రెండు భాగాలు చేసే ఆలోచన ఉన్నట్టు తెలుస్తుంది. సో ఎలా లేదన్నా సలార్ 2 సినిమా 2028 లోనే సెట్స్ మీదకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. వీటితో పాటు ప్రభాస్ దిల్ రాజు తో ఒక సినిమా ప్లానింగ్ లో ఉన్నాడు. ఐతే ఆ సినిమా కూడా ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో ఉంటుందన్న టాక్ వినిపిస్తుంది. సో ఐదారేళ్ల దాకా ప్రభాస్ కొత్త సినిమా కమిట్ అయ్యే ఛాన్స్ లేకుండా ఫుల్ బిజీ అయ్యాడని చెప్పొచ్చు. రాబోయే సినిమాలన్నీ కూడా నెక్స్ట్ లెవెల్ అనిపించేలా ఉన్నాయి. ఐతే ఈ సినిమాలన్నీ కూడా రెబల్ ఫ్యాన్స్ అందరికీ కూడా ఫుల్ మాస్ ఫీస్ట్ అందిస్తాయని చెప్పొచ్చు. ప్రభాస్ సినిమాల లైనప్ చూసి ఫ్యాన్స్ కి సూపర్ కిక్ వస్తుంది. లెక్క తప్పకుండా పాన్ ఇండియా రేంజ్ లో తన ఫాం కొనసాగించాలని చూస్తున్నాడు ప్రభాస్.



# అల్లు అర్జున్– త్రివిక్రమ్ మూవీ లేటెస్ట్ అప్డేట్



పుష్ప సినిమాతో తన క్రేజ్ ను నేషనల్ లెవెల్ లో పెంచుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప2 తో దాన్ని ఇంటర్నేషనల్ లెవెల్ కు తీసుకెళ్లాడు. పుష్ప ఫ్రాంచైజ్ సినిమాలతో బన్నీ మార్కెట్, ఫాలోయింగ్ చాలా బాగా పెరిగింది. సౌత్, నార్త్ అని తేడా లేకుండా వరల్డ్ వైడ్ గా పుష్ప రాజ్ తన సత్తా చాటాడు. పుష్ప2 సినిమా రూ.1800 కోట్లు వసూలు చేసి ఎన్నో రికార్డులను సృష్టించింది. దీంతో బన్నీ తర్వాత ఎవరితో చేస్తాడా అనే ఆసక్తి అందరికీ పెరిగిపోయింది. పుష్ప2 రిలీజ్ కు ముందు బన్నీ పుష్ప3 చేస్తాడన్నారు కానీ అది ఇప్పట్లో సెట్స్ పైకి వెళ్లదని తేలిపోయింది. ఈ నేపథ్యంలో బన్నీ తర్వాత చేయబోయే డైరెక్టర్ల లిస్టులో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ పేరుతో పాటూ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ పేరు వినిపిస్తుంది బన్నీ– త్రివిక్రమ్ కాంబినేషన్ లో సినిమా రానున్నట్టు మేకర్స్ ఎప్పుడో అనౌన్స్ చేశారు. కానీ సడెన్ గా అట్లీ లైన్ లోకి రావడం, అట్లీ చెప్పిన కథ బన్నీకి సంతృప్తిని ఇవ్వకపోవడంతో ఆ కథను అట్లీ వేరే హీరోతో చేయాలనుకోవడం, మళ్లీ రీసెంట్ గా అట్లీ బన్నీకి కథ చెప్పాడని వార్తలు రావడంతో బన్నీ తర్వాతి సినిమాను ఎవరితో చేయనున్నాడనేది అయోమయంగా మారింది. అయితే అల్లు అర్జున్ తన తర్వాతి సినిమాను త్రివిక్రమ్ తోనే చేస్తున్నాడని సమాచారం. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, రీసెంట్ గానే త్రివిక్రమ్, అల్లు అర్జున్ ను కలిసి సినిమాకు సంబంధించిన ఫుల్ నెరేషన్ ఇచ్చినట్టు తెలుస్తోంది. మైథలాజికల్ పీరియడ్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాలో బన్నీ నెవర్ బిఫోర్ లుక్ లో కనిపిస్తాడని చెప్తున్నారు. హారికా హాసినీ క్రియేషన్స్ బ్యానర్ లో సూర్యదేవర రాధాకృష్ణ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మించనున్నాడు.




EDITOR , PUBLISHER, PRINTER & OWNER : K.SRINIVASULU, PRINTED ATG SMILE GRAPHICS & PRINTERS H.NO. 41-289-1, KOTHAPETA, KURNOOL. 518002. A.P.
PUBLISHED FROM H.NO. 91/4-31-3-1B BALAJI NAGAR, KURNOOL. E-MAIL : VOICEKANDANAVOLU@GMAIL.COM, 518002, A.P. REG : APTEL/RNI/2019/77460